PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 201 | విజయవాడ, సోమవారం 26 ఫిబ్రవరి 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 26 February 2024 | Rs

ఆగని 'ఉక్కు' ప్రయివేటీకరణ కుట్రలు

- పోరాటానికి మరింత పదునుపెడుతున్న కార్మిక వర్గం
- 27న స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ నుంచి పాదయాత్ర

3

2

యుపిలో బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- ఏడుగురు మృతి
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు



బెంగళూరులోని ప్యాలెస్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'రాజ్యాంగం, జాతీయ ఐక్యత' సదస్సులో రాజ్యాంగ పీఠికను పఠిస్తున్న ఏచూరి, ఖర్గే, హెచ్‌సి మహదేవప్ప, సూర్జేవాలా, ఫరూఖ్ అబ్దుల్లా తదితరులు

వైవిధ్య భారత్‌ను కాపాడుకుందాం

- దేశాన్ని తిరోగమనం పట్టిస్తున్న బిజెపిని ఓడిద్దాం
- 'రాజ్యాంగం - జాతి ఐక్యత' సదస్సులో వక్తలు
- ఫాసిస్టు బాట పడుతున్న కమలం పార్టీ : ఏచూరి

బెంగళూరు : మనువాద భావజాలంతో 'హిందూ రాష్ట్ర'గా మార్చేందుకు ప్రయత్నిస్తూ దేశాన్ని తిరోగమనం పట్టిస్తున్న బిజెపిని ఓడించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. భారతదేశ విశిష్ట లక్షణమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, సందేహాలకు తావులేని విధంగా, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించాలని ఆకాంక్షించారు. బెంగళూరులోని ప్యాలెస్ గ్రౌండ్స్‌లో ఆదివారం 'రాజ్యాంగం, జాతీయ ఐక్యత' సదస్సు నిర్వహించారు. జమ్ముకాశ్మీర్ పూర్వ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా సదస్సులో ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌తో పాటు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, కర్ణాటక సామాజిక న్యాయ శాఖ మంత్రి ఎంహెచ్ మహదేవప్ప, పార్టీ సీనియర్ నేత సూర్జేవాలా తదితరులు పాల్గొన్నారు.

కాశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమే : ఫరూఖ్

జమ్ముకాశ్మీర్ ఇదివరకు, ఇప్పుడు, భవిష్యత్‌లో ఎల్లప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని సదస్సు ప్రారంభోపన్యాసంలో ఫరూఖ్ అబ్దుల్లా చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఇవిఎం)ల వినియోగంపై కొన్ని అనుమానాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం సందేహాలను నివృత్తి చేసి, ఎన్నికలను సజావుగా నిర్వహించగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. 'కాశ్మీర్ ప్రజల తరపున మీకందరికీ శుభాకాంక్షలు. కాశ్మీర్ భారత్‌లో భాగమే. ఇదివరకు భారత్‌లోనే భాగంగా ఉంది. భవిష్యత్‌లోనూ భాగంగానే ఉంటుంది' అని అబ్దుల్లా అన్నారు. దేశ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. విశిష్టమైన ఈ లక్షణాన్ని మరింత పటిష్టపర్చుకోవాల్సివుందని ఆయన తెలిపారు. మతం మనల్ని ఎప్పుడు విడదీయలేదని, వాస్తవానికి ఐక్యం చేస్తుందని ఆయన చెప్పారు. చెడు ఏదైనా దానికి మతం ఉండదని, మనమే దానికి మతం అంటగడుతున్నామని పేర్కొన్నారు. పురోగమనంలో వెళ్లాలనుకుంటే ఒకరినొకరు కలిసికట్టుగా సవాళ్లను ఎదుర్కొంటూ ముందు కెళ్లడమే ఏకైక మార్గమని చెప్పారు. దేశ ప్రజానీకం గతంలోనూ ఎన్నో సవాళ్లను ఐక్యంగా ప్రతిఘటించిందని, విడదీసే ప్రయత్నాలను తిప్పికొట్టిందని ఈ సందర్భంగా ఫరూఖ్ గుర్తు చేశారు.

ప్రస్తుతం దేశ రాజ్యాంగమే ప్రమాదంలో పడిందని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా మిగతా 2లో

ఖర్చు బారెడు... ఆదాయం మూరెడు

అప్పుల ఊబిలో కుటుంబాలు

ఇదీ గ్రామీణ భారత పరిస్థితి!

కుటుంబ వినియోగ వ్యయ సర్వే వెల్లడి

న్యూఢిల్లీ : గత 11 సంవత్సరాలలో ముఖ్యంగా మోడీ ఏలుబడిలో పట్టణ ప్రాంతాలతో పోలిస్తే కుటుంబ ఖర్చులు పెరిగిపోతున్నాయి. దీనికి తగినట్టుగా ఆదాయం మాత్రం పెరగడం లేదు. దీంతో భారత దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో పడింది. భారత దేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తోందని, జిడిపి దౌడు తీస్తోందని మోడీ అండ్ కో సాగిస్తున్న ప్రచారంలో డొల్లతనాన్ని కుటుంబ వినయోగ వ్యయ సర్వే (హెచ్‌సిఇఎస్) బయటపెట్టింది. ఖర్చు బారెడు.. ఆదాయం మూరెడు అన్న చందంగా పరిస్థితి తయారైంది. దీంతో చాలా కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. దీని ప్రభావం ఆహార ఖర్చుపైనా పడుతోంది. గత దశాబ్ద కాలంగా దేశంలో ప్రజల ఆదాయాలలో పెద్దగా మార్పు రాలేదు. పైగా నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి కారణాలతో అనేక కుటుంబాలు ఆర్థికంగా దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. మూలిగే నక్కపై తాటపండు పడిన చందంగా వినియోగ వస్తువుల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. వెరసి సగటు మధ్యతరగతి ప్రజానీకం పరిస్థితి అస్తుబిస్తుగా తయారైంది. కోవిడ్ కారణంగా తగిలిన దెబ్బ నుండి పేదలు, మధ్య తరగతి ప్రజలు ఇప్పటికీ కోలుకోలేదు. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలు, బడా వ్యాపారుల వద్ద సంపద పెద్దయెత్తున పోగుపడుతోంది. 2022-23 సంవత్సరానికి సంబంధించి గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ శనివారం తాజా కుటుంబ వినియోగ వ్యయ సర్వే (హెచ్‌సీఈఎస్)ను విడుదల చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే గ్రామీణ ప్రాంతంలో నివసించేవారి తలసరి ఖర్చు నెలకు సగటున రూ.3,773 అని తేలింది.. 2011-12లో ఈ వ్యయం రూ.1,430గా ఉంది. అంటే 164 శాతం పెరిగిందన్న మాట. అదే సమయంలో పట్టణ ప్రాంతంలో నివసించేవారి తలసరి వ్యయం రూ.2,630 నుండి రూ.6,459కి పెరిగింది.

కుటుంబ వినియోగ వ్యయ సర్వేలను ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. 2017 జూలై-2018 జూన్ మధ్య జరిపిన 75వ రౌండ్ సర్వే ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయలేదు. వినియోగ స్థాయిలకు సంబంధించి గణనీయమైన అంతరాలు కన్పించాయని, అందుకే నివేదికను విడుదల చేయలేదని వివరణ ఇచ్చింది. అయితే బయటికి పొక్కిన సర్వే సమాచారం ప్రకారం వినియోగ వ్యయం పడిపోయింది.

గ్రామీణ ప్రాంతాలలోని చివరి ఐదు శాతం జనాభా సగటు నెలసరి తలసరి వినియోగ వ్యయం (ఎంపీసీఈ) రూ.1,373 ఉండగా 2001లో పట్టణ జనాభాలో చివరి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ రూ.2,001గా నమోదైంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని జనాభాలో మొదటి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ రూ.10,501, రూ.20,824గా ఉంది. మరో మాటలో చెప్పాలంటే గ్రామీణ జనాభాలో మొదటి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ దాని చివరి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ కంటే 7.65 రెట్లు అధికంగా ఉంది. పట్టణ జనాభాలోని మొదటి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ దాని చివరి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ కంటే 10 రెట్లు ఎక్కువగా ఉంది.

'ఉచితాల'తో పెద్దగా తేడా లేదు

ప్రభుత్వం పంపిణీ చేసిన ఆహార ధాన్యాలు, ప్రభుత్వ పథకాల ద్వారా ఇచ్చిన ఉచిత వస్తువుల ఖర్చును కూడా పరిగణనలోకి తీసుకుంటే గ్రామీణ ప్రాంతాలలో సగటు నెలసరి వినియోగ వ్యయం రూ.3,860, పట్టణ ప్రాంతాలలో రూ.6,521గా నమోదైందని సర్వే నివేదిక తెలిపింది. ఉచిత వస్తువుల విలువను కలపని పక్షంలో వినియోగ వ్యయం గ్రామాలలో రూ.87, పట్టణ ప్రాంతాలలో రూ.62 మాత్రమే పెరిగింది. ఉచిత వస్తువుల విలువను కలిపిన పక్షంలో గ్రామీణ జనాభాలోని చివరి ఐదు శాతం ప్రజలు రూ.1,441 ఖర్చు చేశారు. కలపకపోతే పెట్టిన ఖర్చు రూ.1,373 కంటే ఇది కొంచెం మాత్రమే ఎక్కువ. పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఉచిత వస్తువుల విలువను కలపకపోతే రూ.2,001, కలిపితే రూ.2,087 ఖర్చవుతుంది.

ఇది వాస్తవాల పత్రమే

వస్తువులు, సేవలపై కుటుంబాల వినియోగానికి సంబంధించి హెచ్‌సీఈసీ సమాచారం సేకరించింది. పది సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం ఈ సర్వే రిపోర్టు విడుదలైంది. 2017-18 సర్వే ఫలితాలు బయటకు పొక్కడంతో దానిని ప్రభుత్వం రద్దు చేసింది. కోవిడ్ కారణంగా 2020-21లో సర్వే జరగలేదు. 2022 ఆగస్టులో ప్రారంభమైన సర్వే గత జూలై వరకూ కొనసాగింది.



చలో విజయవాడ వాయిదా : ఎపి జెఎసి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలు నెరవేర్చేందుకు ప్రభుత్వం హామీనిచ్చిన నేపథ్యంలో ఈ నెల 27న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రెండు వారాలు వాయిదా వేస్తున్నట్లు ఎపి జెఎసి రాష్ట్ర ఛైర్మన్ బండి శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగుల అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలను వ్యతిరేకిస్తూ అదేరోజు సాయంత్రం జిల్లా ఎన్‌జిఒ కార్యాలయాల వద్ద ఉద్యోగులు నిరసనలు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ గాంధీనగర్‌లోని ఎపి ఎన్‌జిఒ భవనంలో ఆదివారం ఎపి జెఎసి సెక్రటేరియట్ మెంబర్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండు వారాలుగా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు దశల వారీగా చేపట్టిన ఆందోళనల ఫలితంగా మంత్రుల బృందం సంఘాల నాయకులను చర్చలకు ఆహ్వానించి సమస్యలపై చర్చించిందన్నారు. మార్చి నెలాఖరు నాటికి కొన్ని ఆర్థిక ప్రయోజనాలు చెల్లిస్తామని ప్రభుత్వం నుంచి రాతపూర్వక హామీ పొందామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర జెఎసి కార్యదర్శి కెవి శివారెడ్డి, జెఎసిలోని వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జెఎసి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

- యుటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి జెఎసి చలో విజయవాడ పిలుపును వాయిదా వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు యుటిఎఫ్ వెల్లడించింది. జెఎసి ప్రకటించిన నిర్ణయంపై ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం ఆదివారం చర్చించింది. విజయవాడలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడారు. లక్షలాది ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకనుగుణంగా నిలబడి పోరాటం చేయాల్సిన ఎపి జెఎసి.. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత సాధించకుండానే ఈ నెల 27వ తేదీన చేపట్టనున్న 'చలో విజయవాడ'ను వాయిదా వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఎఫ్, ఎపిజిఎల్ఐ తదితర ఆర్థిక బకాయిలు రూ.20 వేల కోట్లపై ప్రభుత్వం ఏ విధమైన స్పష్టత ఇవ్వకుండా మినిట్స్ జారీ చేసిందని తెలిపారు. 11వ పిఆర్‌సి బకాయిలు చెల్లింపుపై ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. మధ్యంతర భృతి ఇవ్వకుండా పిఆర్‌సి అమలు చేస్తామని చెప్పడం బూటకమని విమర్శించారు. 2004 సెప్టెంబరు కంటే ముందు నియామక ప్రక్రియ పూర్తయిన వారికి కేంద్ర ప్రభుత్వ మెమో ప్రకారం పాత పెన్షన్ అమలు చేయకుండా దాటవేస్తున్నారని పేర్కొన్నారు. పది వేల మంది కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన మాట నీటిమూటగా మారిపోయిందని విమర్శించారు. ఇలా ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయకుండా ప్రభుత్వం ఉద్యోగ సంఘాలను, ఉపాధ్యాయ సంఘాలను తప్పుదోవ పట్టిస్తోందని పేర్కొన్నారు. ఉద్యమం చేయాల్సిన సమయంలో ఇలా అర్ధాంతరంగా వాయిదా వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వెల్లడించారు. ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కె శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె సురేష్‌కుమార్, ఎఎన్ కుసుమకుమారి, కోశాధికారి బి గోపిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వాయిదా సరికాదు : ఎస్‌డబ్ల్యుఎఫ్

ఉద్యోగులు ఎదురుచూస్తున్న ఐఆర్, ఇతర సమస్యలేవీ పరిష్కారం కాకుండా ఎపి జెఎసి ఈ నెల 27న చేపట్టాల్సిన చలో విజయవాడను వాయిదా వేయడం తగదని ఎపిపిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, ప్రధాన కార్యదర్శి అయ్యపురెడ్డి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసు నిర్బంధాలతో ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక ఉద్యమాలను అణచివేసే ప్రయత్నాలను ప్రజాస్వామ్యవాదులంతా తీవ్రంగా ఖండించాలని కోరారు.

సమస్యలు పరిష్కారం కాకుండానే చలో విజయవాడ వాయిదా వేయడం సరికాదని బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.మనోజ్‌కుమార్, చిట్టేటి రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాజ్‌కోట్ ఎయిమ్స్‌ను పరిశీలిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

మంగళగిరి ఎయిమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నరు జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు భారతి ప్రవీణ్ పవార్, ప్రహ్లాద్ జోషి, వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని తదితరులు

5 ఎయిమ్స్ ప్రారంభం

- జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ
- రాష్ట్రంలో పలు ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

దేశవ్యాప్తంగా ఐదు చోట్ల నిర్మించిన అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్ నుంచి వర్చువల్‌గా ఎయిమ్స్‌లను ప్రారంభిస్తూ.. జాతికి అంకితం చేశారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌తోపాటు రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి, పంజాబ్ రాష్ట్రంలోని బఠిండా, పశ్చిమ బెంగాల్‌లోని కల్యాణి నగరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లను ప్రధాని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా మంగళగిరిలో 183 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,618 కోట్లతో నిర్మించిన ఎయిమ్స్‌లో 960 పడకలతో 125 మెడికల్ సీట్లు వున్నాయి. దీనికి 2015లో శంకుస్థాపన జరగ్గా, 2019 నుంచి ఓపి సేవలు మొదలయ్యాయి. దాదాపు ఐదేళ్లుగా వైద్య సేవలు అందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పుడు జాతికి అంకితం చేశారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, రాజమహేంద్రవరం మెడికల్ కళాశాలలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న క్రిటికల్ కేర్ యూనిట్ పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. విశాఖ పెదవాల్తేరులోని స్టేట్ ఫుడ్ ల్యాబ్ క్యాంపస్‌లో నిర్మించిన మైక్రో బయాలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్, మరో 4 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ప్రధాని ప్రారంభించారు. మంగళగిరి ఎయిమ్స్ వద్ద జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నరు జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు భారతి ప్రవీణ్ పవార్, ప్రహ్లాద్ జోషి, వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, సిఎం రమేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆహార భద్రత, ఉపాధికి ఉద్యమం

- నిరుద్యోగాన్ని పెంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం ధావలే

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం ధావలే

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

ఆహార భద్రత, పట్టణ ఉపాధి హామీ చట్టం కోసం దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం ధావలే తెలిపారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగంలోని లక్షలాది ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మూడు రోజులపాటు జరిగిన ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అసంఘటిత రంగంలో మహిళలు పెరుగుతున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్‌లో కోతలు పెడుతోందని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో పది కోట్ల జాబ్ కార్డులు తగ్గిపోయాయని చెప్పారు. ప్రభుత్వం జాబ్ కార్డులను డిజిటల్ పేమెంట్ ప్లాట్‌ఫారంతో లింక్ చేస్తోందని, అయితే, గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సరిగ్గా పనిచేయని విషయాన్ని గుర్తెరగాలని అన్నారు. ప్రభుత్వం 'ఉపాధి' బడ్జెట్‌ను తగ్గించి గ్రామీణ భారతదేశంలో ఏదో ఒక రకమైన పనిని పొందే హక్కును కూడా ప్రజలకు లేకుండా చేస్తోందని తెలిపారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందని మోడీ గొప్పలు చెబుతున్నా, వాస్తవం దానికి భిన్నంగా ఉందన్నారు. దేశంలో తలసరి ఆదాయం అత్యల్పంగా ఉందని తెలిపారు. తలసరి ఆదాయంలో ప్రపంచంలో మన దేశం 142వ స్థానంలో ఉందని వివరించారు. గ్రాడ్యుయేట్లలో దాదాపు 50 శాతం మంది నిరుద్యోగులు ఉన్నారని, ప్రయివేటీకరణ కారణంగా అనేకమంది ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు జరుగుతున్న కుట్రలను ఖండించారు.

మహిళల్లో రక్తహీనత

ఆంధ్రప్రదేశ్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో మహిళలు రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడుతున్నారని మరియం ధావలే తెలిపారు. దేశంలో రక్తహీనత పెరిగిందని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) తెలిపిందని గుర్తు చేశారు. ఆ సర్వే నివేదిక ఇచ్చినందుకు ఎన్ఎఫ్‌హెచ్ఎస్ డైరెక్టర్‌ను కేంద్ర ప్రభుత్వం సస్పెండ్ చేయడమే కాకుండా సర్వే రిపోర్టు ఇవ్వడం ఆపివేయాలని నిర్ణయించడం శోచనీయమన్నారు. నిజాలు ఎవరికీ తెలియరాదనే ఆ పని చేసిందని విమర్శించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని, ఎపిలో 14 రకాల నిత్యావసర వస్తువులను చౌకధర దుకాణాల ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రేషన్ షాపుల్లో ఐదు కేజీల బియ్యం తప్ప మరేమీ దొరకడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులను 2024 ఎన్నికల్లో ఓడించకపోతే సాధారణ ప్రజలు నష్టపోతారని తెలిపారు. మీడియా సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షులు పికె.శ్రీమతి, కోశాధికారి ఎస్.పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి, విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి పాల్గొన్నారు.

అఖిలేష్‌తో కలిసి సెల్ఫీ తీసుకుంటున్న రాహుల్

మార్పు పవనాలు వీస్తున్నాయి!

- రాహుల్ యాత్రకు అఖిలేష్ మద్దతు
- అగ్రాలో జోరుగా జోడో న్యాయ యాత్ర

లక్నో : ఉత్తరప్రదేశ్ మార్పునకు సిద్ధమైందని, మార్పు పవనాలు వీస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ఆదివారం నాడు ఉత్తరప్రదేశ్‌లోని అగ్రాలోకి ప్రవేశించింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత రాహుల్ యాత్రకు ఘన స్వాగతం పలికారు. యాత్రలో పాల్గొని మద్దతు తెలియజేశారు. తొలుత రాహుల్, అఖిలేష్, కాంగ్రెస్ మరో నేత ప్రియాంక గాంధీ రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. ఆ తర్వాత రాహుల్, అఖిలేష్, ప్రియాంక ముగ్గురూ జోడో యాత్రలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ మిగతా 2లో

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

- ముగ్గురు మావోయిస్టులు మృతి

రాయ్‌గఢ్ : అడవితల్లి మరోమారు రక్తమోడింది. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో ఆదివారం ఉదయం జవాన్లకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. ఈ విషయాన్ని కాంకేర్ పోలీస్ సూపరింటెండెంట్ ఇందిరా కళ్యాణి ఎలెసెలా తెలిపారు. కోయలిబెడ పోలీసు స్టేషన్ పరిధిలో భోమ్రా-హుర్తరై గ్రామాలకు సమీపంలోని అటవీ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ (డిఆర్‌జి), సరిహద్దు భద్రత బలగాలు (బిఎస్ఎఫ్)కు చెందిన జవాన్లు.. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నట్లు ఆయన చెప్పారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. సుక్మా జిల్లాలోని బుర్కలంక అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కు, డిఆర్‌జి జవాన్లకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో శనివారం మావోయిస్టు ఒకరు చనిపోయిన సంగతి విదితమే.

నేడు 'అనంత'లో కాంగ్రెస్ సభ

- హాజరు కానున్న ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

రాష్ట్ర పునర్ నిర్మాణ పోరాట సభ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన అనంతపురంలోని జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు జరగనుంది. ఈ సభకు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మణిక్యం ఠాకూర్, ఎపిసిసి అధ్యక్షులు షర్మిల, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరు కానున్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో కేంద్రంలోని బిజెపి ఏ విధంగా విఫలమైందన్న అంశాన్ని ఈ సభలో ప్రజలకు నాయకులు వివరించనున్నారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపిలు రాష్ట్ర సమస్యలపై కేంద్రాన్ని ప్రశ్నించలేకపోవడాన్ని ఈ సభలో చర్చించే అంశాలుగా ఉండనున్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారు. అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి జనసమీకరణకు ఆ పార్టీ నాయకులు కసరత్తు చేస్తున్నారు. సిడబ్ల్యుసి సభ్యులు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి, పిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ ఈ కార్యక్రమం విజయవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సభ జరిగే ప్రాంగణంలో పెద్ద ఎత్తున జాతీయ, రాష్ట్ర నాయకుల హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. నగరంలోని ప్రధాన కూడళ్లను కాంగ్రెస్ పార్టీ జెండాలతో అలంకరించారు.

దళిత యువకునిపై దాడికి పాల్పడ్డవారిని కఠినంగా శిక్షించాలి

- కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం పెదపట్నంలంక గ్రామ దళిత యువకుడు ముత్తాబత్తుల రవికుమార్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అంద్ర మాల్యాద్రి ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ ఎం విక్టర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. వంటపనులు చేసుకుంటూ జీవనం సాగించే రవికుమార్ ఈ నెల 24న బైకుపై ఇంటికి వెళ్తుండగా కారు తగిలి కిందికి పడిపోయారని తెలిపారు. నిర్లక్ష్యంగా కారు నడుపుతున్న తీరును ప్రశ్నించిన రవికుమార్‌ను ఆదే గ్రామానికి చెందిన గుండాబత్తుల తరుణ్ అనే వ్యక్తి కులం పేరుతో వ్యక్తిగతంగా దూషిస్తూ దాడి చేశారని తెలిపారు. ఇనుప రాడ్డుతో దాడి చేయడంతోపాటు బీర్ బాటిల్‌తో పొడిచి చంపడానికి ప్రయత్నించారని పేర్కొన్నారు. ఈ కుల దురహంకార ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత రవికుమార్‌కు రక్షణ కల్పించాలన్నారు.

ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

- వెంకయ్య నాయుడు, ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి : కాంగ్రెస్ నేత జైరాం రమేష్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కల్పించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 ఫిబ్రవరిలో రాజ్యసభలో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామీ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించి, ఆంధ్రప్రదేశ్ పట్ల తన నిబద్ధతను నిరూపించుకోవాలని ఆయన కోరారు. మంగళగిరిలో ఎయిమ్స్, తిరుపతిలో ఐఐటి ఈ రెండు సంస్థలు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పొందుపరచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.. ప్రత్యేక హోదాపై 2014 ఫిబ్రవరి 20న రాజ్యసభలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఇచ్చిన హామీకి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నారని రమేష్ చెప్పారు. 'మన్మోహన్ సింగ్ ఈ ప్రత్యేక హోదాకు ఐదేళ్ల పాటు కట్టుబడి ఉన్నారు. అప్పటి బిజెపి తరపున ఎం వెంకయ్య నాయుడు లేచి ఐదేళ్లు ఎందుకు? బిజెపి ప్రభుత్వం పదేళ్లు ఇస్తుందని అన్నారు. ఇప్పుడు దీనిపై వారు ఎందుకు మాట్లాడడం లేదని జైరాం రమేష్ ప్రశ్నించారు.

టైటిల్ వేట షురూ!

- నేడు రెండు ఎలిమినేటర్ మ్యాచులు
- ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్

హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్ తుది అంకానికి చేరుకుంది. టైటిల్ వేటలో చివరకు ఆరు జట్లు నిలువగా.. నేడు రెండు జట్లు నిష్క్రమించనున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్, పుణెరి పల్టాన్‌లు లీగ్ దశలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి. టాప్-6లో నిలిచిన ఇతర నాలుగు జట్లు మరో రెండు సెమీస్ బెర్త్‌ల కోసం నేడు ఎలిమినేటర్ పోరులో తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఎలిమినేటర్ 1 మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీ, పట్నా పైరేట్స్ తలపడనుండగా.. ఎలిమినేటర్2 మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్‌లు పోటీపడుతున్నాయి. ఎలిమినేటర్‌లో నెగ్గిన జట్లు నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. హైదరాబాద్‌లోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియం ప్రొ కబడ్డీ లీగ్ ప్లే ఆఫ్స్‌కు వేదికగా నిలువనుంది. నేడు రాత్రి 8 గంటలకు తొలి ఎలిమినేటర్ మ్యాచ్ ఆరంభం కానుంది.

మదనపల్లెలో ఘోర రోడ్డు ప్రమాదం

- బైక్‌ను, లారీని ఢీకొన్న స్కార్పియో వాహనం
- ఐదుగురు దుర్మరణం

ప్రజాశక్తి- మదనపల్లె (అన్నమయ్య జిల్లా)

ఆస్పత్రి వద్ద ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలంలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం... మదనపల్లె రామారావు కాలనీకి చెందిన ఆరుగురు స్కార్పియో వాహనంలో బెంగళూరుకు వారి సొంత పనిపై వెళ్లారు. పని ముగించుకుని ఆదివారం బెంగుళూరు నుంచి మదనపల్లెకు తిరుగు పయనమయ్యారు. రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో మదనపల్లె మండలం బార్లపల్లె వద్దకు రాగానే పాలు పోయడానికి బైక్‌పై వెళ్తున్న కోళ్లవారిపల్లెకు చెందిన ఇద్దరు రైతులు చంద్ర (50), సుబ్రమణ్యం (62)లను వారి వాహనం ఢీకొట్టింది. దీంతో, రైతులు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన నేపథ్యంలో అక్కడి నుంచి తప్పించుకునే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీని స్కార్పియో కారు వేగంగా ఢీకొంది. దీంతో, ఆ వాహనంలోని ముగ్గురు అక్కడికక్కడే దుర్మణం చెందారు. వారిలో తిలక్, విక్రమ్, శ్రీను ఉన్నారు. కారులో ఉన్న మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి పోలీసులు తరలించారు. డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, సిఐ సోమశేఖర్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద తీరును పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతులందరూ మదనపల్లి పట్టణం, రూరల్ మండలానికి చెందివారు. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బార్లపల్లె వాసులు చెప్తున్నారు. జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మదనపల్లె నియోజకవర్గ వైసిపి కన్వీనర్ నిస్సార్ అహ్మద్ పరామర్శించారు.

టికెట్ వచ్చిందని ఇగోలకు పోవద్దు

- జగన్ కుట్రలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- పార్టీ నాయకులతో టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టికెట్ వచ్చిందనే అహంకారం (ఇగో)తో వ్యవహరిస్తే కుదరదని పార్టీ అభ్యర్థులతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఎంత సీనియర్ నేతయినా, నియోజకవర్గంలో ఎన్ని సానుకూల అంశాలున్నా చివరి వరకు ప్రజల్లో ఉండి కష్టపడాలని సూచించారు. టిడిపి-జనసేన తొలి జాబితాలో సీట్లు పొందిన అభ్యర్థులకు చంద్రబాబు ఆదివారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలతో పాటు గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక జరిగిందని, వచ్చే ఎన్నికలు అత్యంత కీలకమని, ఎక్కడా చిన్న తప్పు, పొరపాటు జరగకూడదని చంద్రబాబు చెప్పారు. గతంలో ఎప్పుడూ ఇంత ముందుగా అభ్యర్థుల ప్రకటన జరగలేదన్నారు. ఒక్క సీటూ ఓడిపోవడానికి వీల్లేదన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించామని, ఇప్పుడు 99 చోట్ల ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. అసంతృప్తితో ఉన్న నాయకులు, కార్యకర్తలను కలుపుకుని వెళ్లాలని సూచించారు. తటస్తులను కలిసి రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి, అన్ని తరగతుల మద్దతు కోరాలన్నారు. మిత్రపక్షంగా ఉన్న జనసేన నేతలను గౌరవించాలని, వారిని కలుపుకొని వెళ్లాలని తెలిపారు. రెండు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేస్తే 100 శాతం ఓట్ల బదిలీ జరుగుతుందన్నారు. ఐదేళ్ల పాలనపై గ్రామాల్లో వైసిపి నేతలు, కార్యకర్తలు కూడా అసంతృప్తితో ఉన్నారని, పార్టీలోకి వస్తే ఆహ్వానించాలని సూచించారు. ప్రచార విభాగాన్ని బలోపేతం చేసుకోవాలని, ప్రతి అభ్యర్థి న్యాయవాదిని నియమించుకోవాలని సూచించారు. ఊహించని స్థాయిలో వైసిపి అధినేత జగన్ కుట్రలు, కుతంత్రాలు చేస్తారని, వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని చెప్పారు. జగన్ తన పాలనను కాకుండా దౌర్జన్యాలు, అక్రమాలు, దొంగ ఓట్లను నమ్ముకున్నారని విమర్శించారు. ఎన్నికలకు జగన్ సిద్ధంగా లేరని, సభలు నిర్వహిస్తూ అభ్యర్థులను మాత్రం ప్రకటించలేకపోయారని అన్నారు.

టికెట్ రాని నేతలకు బుజ్జగింపులు

టిడిపి తొలి జాబితాలో చోటుదక్కని నేతలకు పార్టీ అధిష్టానం బుజ్జగించేందుకు ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే చంద్రబాబు నాయుడు ఆదివారం ఉండవల్లిలో తన నివాసంలో కొంతమంది నేతలను పిలిపించుకుని వారికి సర్ది చెప్పారు. తెనాలి సీటు ఆశించిన మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, అనకాపల్లి సీటు ఆశించిన పీలా గోవింద సత్యనారాయణకు పొత్తులో భాగంగా త్యాగం చేయక తప్పదని చెప్పినట్లు సమాచారం. ప్రభుత్వం రాగానే తగిన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మైలవరం నుంచి వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పోటీ చేస్తారని, పెనమాలూరు నుంచి పోటీ చేయాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో చెప్పినట్లు తెలిసింది. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు చీపురుపల్లి నుంచి పోటీ చేయాలని చెప్పారు. గంటా విశాఖ నుంచి గానీ, భీమిలి నుంచి గానీ పోటీ చేస్తానని తన అభిప్రాయం చంద్రబాబుతో చెప్పారు. బిజెపి అడగకపోతే రాజమండ్రి లోక్‌సభ సీటు కేటాయిస్తానని బొడ్డు వెంకటరమణతో అన్నట్లు తెలిసింది. సోమవారం కూడా పలువురు నేతలతో చంద్రబాబు చర్చలు జరపనున్నారు.

యుపిలో బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- ఏడుగురు మృతి - మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో ఓ బాణాసంచా ఫ్యాక్టరీలో ఆదివారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు చనిపోయారు. పలువురు గాయపడ్డారు. వీరిలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఫ్యాక్టరీలో పెద్ద మొత్తంలో రసాయన నిల్వలు ఉండటంతో పేలుడు తీవ్రతకు పరిసర గ్రామాలన్నీ ఉలిక్కిపడ్డాయి. చనిపోయినవారిలో కొందరి శరీర భాగాలు కిలోమీటర్ల అవతల వరకు ఎగిరిపడ్డాయి. పరిసర ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది. దీంతో ఫ్యాక్టరీకి దగ్గర్లోని గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పేలుడు ఆదివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సంభవించినట్లు జిల్లా ఎస్‌పి బ్రిజేష్ కుమార్ తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఫ్యాక్టరీలో పెద్ద మొత్తంలో నిల్వ ఉంచిన రసాయనాలే పేలుడుకు కారణమని అంచనా వేసినట్లు తెలిపారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో చాలా మంది పని చేస్తున్నట్లు ప్రయాగరాజ్ జోన్ అదనపు డిజిపి భాను భాస్కర్ తెలిపారు. సహాయక సిబ్బంది తీవ్రంగా శ్రమించి కొందరిని బయటకు తీసుకొచ్చారని, అప్పటికే ఏడుగురు చనిపోయారని ఆయన పేర్కొన్నారు. మృతులను షాహిద్ అలీ (35), కౌసర్ అలీ, శివనారాయణ్; రాంభువన్, శివకాంత్, అశోక్ కుమార్, జయచంద్రగా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు.

జింకలను వేటాడే ముఠా అరెస్టు

- 20 కొమ్ములు, ఒక చర్మం స్వాధీనం

పల్నాడు జిల్లా: ముఠాగా ఏర్పడి జింకలను వేటాడి మాంసాన్ని విక్రయించి అనంతరం వాటి కొమ్ములను, చర్మాన్ని భద్రపరిచి అమ్మకానికి సిద్ధం చేసిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి 20 జింకకొమ్ములు, ఒక జింక చర్మం స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నరసరావుపేటలోని జిల్లా కార్యాలయంలో పల్నాడు జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రయ్య ఆదివారం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... బొల్లాపల్లి ప్రాంతంలో కొంతమంది ఇటీవల కాలంలో జింకల వేటకు వెళ్తున్నారు. ఇది తెలిసిన అటవీ శాఖాధికారులు నిఘా పెట్టారు. ఆరుగురు అనుమానితులను గుర్తించి శనివారం వారి ఇళ్లల్లో తనిఖీలు చేశారు. కొందరి వద్ద జింక కొమ్ములు, చర్మం దొరకడంతో వారిని విచారించారు. మొత్తం ఆరుగురు ముఠాగా ఏర్పడి వేటకు వెళ్తున్నట్లు, మాంసాన్ని స్థానికంగా రహస్యంగా అమ్ముకుని చర్మం, కొమ్ములను బెంగుళూరుకు ఎగుమతి చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దీంతో, నలుగురిని పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. అటవీ జంతువుల పరిరక్షణ చట్టం 1973 ప్రకారం పులులు, ఏనుగులు వంటివి షెడ్యూల్-1 కింద ఉన్నాయని, జింకలు షెడ్యూల్-3 కింద ఉన్నాయని ఎన్.రామచంద్రయ్య తెలిపారు.

ఫ్లోటింగ్ బ్రిడ్జిపై నడుస్తున్న ఎంపి వైవి.సుబ్బారెడ్డి, మంత్రి అమర్‌నాథ్

విశాఖలో ఫ్లోటింగ్ బ్రిడ్జి ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖ మహానగరం దేశంలో పర్యాటక రంగానికే తలమానికంగా నిలవనుందని రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డి అన్నారు. బీచ్ రోడ్డులో వైఎంసిఏ సమీపాన విఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జి (నీటిపై తేలియాడే వంతెన)ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునతో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైవి.సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టిన చర్యలను వివరించారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా సాగరతీరంలో సుమారు 25 కిలో మీటర్ల మేర పలు ప్రాజెక్టులను చేపట్టామని, దానిలో భాగంగానే సుమారు రూ.1.60 కోట్ల వ్యయంతో ఫ్లోటింగ్ బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. కైలాసగిరి వద్ద రూ.5 కోట్లతో స్కై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదించామని, అది కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్వహణను పర్యవేక్షించేందుకు విఎంఆర్‌డిఏ నుంచి ఒక అధికారి ఉంటారని తెలిపారు. పర్యాటకులు వంతెనపైకి వెళ్లినప్పుడు వారిని అనుసరిస్తూ రెండు బోట్లు సంచరిస్తాయని, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారని చెప్పారు.

విధి విధానాలు లేవు

- టిడిపి, జనసేన కలయికపై మంత్రి బొత్స
- ప్రజల వద్దకు ఒంటరిగానే వెళ్తామని ప్రకటన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విధి విధానాలు లేని కలయిక టిడిపి, జనసేనలదని మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. వాళ్లు అమిత్ షాను కలిసినా, అమితా బచ్చన్‌ను కలిసినా ఎన్నికల్లో తమ పార్టీ సింగిల్‌గానే పోటీ చేస్తుందని, ప్రజల మద్దతు కోరుతామని తెలిపారు. విజయనగరంలో సీనియర్ సిటిజన్ల ఆత్మీయ సభకు ఆయన ఆదివారం హాజరయ్యారు. సభ అనంతరం విలేకర్లతో బొత్స మాట్లాడుతూ జనసేనకు సీట్లు పరిమితం కావడంపై స్పందిస్తూ సంఖ్య 24, 74, 94 కాదని, వారికి ఎటువంటి విధి విధానాలూ లేవని, ఉంటే వాటిని చెప్పి సీట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. తమ అధినేత పార్టీ విధానం ప్రజలకు చెప్పి, ఐదేళ్ల పాలనలో మంచి చేసి ఉంటే తమని మళ్లీ ఆశీర్వదించాలని కోరారని అన్నారు. టిడిపి, జనసేన ఎంతసేపూ జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దించాలని, రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు.

రాజ్యాల విస్తరణకే యుద్ధాలు

- చరిత్రకు సంఘ్, ముస్లింలీగ్ వక్రీకరణలు
- శివాజీ భారతజాతికి సింబల్
- ఎస్‌వికె వెబినార్‌లో ప్రొఫెసర్ రాం పునియాని

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

వెబినార్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రాం పునియాని, చిత్రంలో పక్కన సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్

రాజుల మధ్య జరిగిన యుద్ధాలు ఆయా రాజ్యాల విస్తరణ కోసం జరిగినవే తప్ప, ఆ రాజుల వ్యక్తిగత మతాల విస్తరణకు జరిగినవి కావని ముంబై ఐఐటి విశ్రాంత అధ్యాపకులు ప్రొఫెసర్ రాం పునియాని పేర్కొన్నారు. 'ఛత్రపతి శివాజీని ఎందుకు స్మరించుకోవాలి?' అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయంతో ఆదివారం వెబినార్ జరిగింది. ఈ సందర్భంగా రాం పునియాని మాట్లాడుతూ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం సంఘ్ పరివార్, ముస్లింలీగ్, హిందూ మహాసభ తదితర సంస్థలు వక్రీకరణలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మనుస్మృతిని తిరిగి అమల్లోకి తెచ్చి బ్రాహ్మణీయ ఆధిక్యతతో తమ పెత్తనం కొనసాగించేందుకు బిజెపి పరమత ద్వేషం పెంచుతోందని విమర్శించారు. శాస్త్రీయత లేకుండా మూఢనమ్మకాలతో నిండిన సమాజాన్ని తయారు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఛత్రపతి శివాజీతోపాటు అక్బర్, మహారాణా ప్రతాప్ తదితర రాజులకు వారి పేర్లను బట్టి ఆయా మతాలకు ఆ రాజులను చిహ్నాలుగా చూపిస్తున్నారని విమర్శించారు. అయితే, ఆ రాజులు ఏ మతాలకు చెందిన వారైనా, వారి సైన్యంలో హిందువులు, ముస్లింలు ఉన్నారని తెలిపారు. ఇలాంటి విషయాలను పక్కన పెట్టి ఘర్‌వాపసీ పేరుతో హింసను ఆర్‌ఎస్‌ఎస్ ప్రేరేపిస్తోందని విమర్శించారు. ముస్లిములుగా, క్రైస్తవులుగా హిందువులు మారడానికి సంఘ్ ప్రచారం చేస్తున్న రాజుల పాలన కారణం కాదని, హిందూమతంలో ఉన్న కులవ్యవస్థ, అంటరానితనమేనని స్పష్టం చేశారు. అరబ్ దేశాల నుంచి సుగంధ ద్రవ్యాల వ్యాపారం చేసుకునేందుకు కేరళ మలబార్ వచ్చిన వారితో మొదటిసారి అక్కడి హిందువులు ఇస్లాంను స్వీకరించారని వివరించారు. అదేవిధంగా మరికొందరు హిందువులు క్రైస్తవంలోకి వెళ్లారని తెలిపారు. ఛత్రపతి శివాజీ గొప్ప విలువలతో కూడిన రాజు అని అన్నారు. ఆ కాలంలో హిందూ జాతీయవాద భావనే లేదని, కేవలం నేటి పాలకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి రాజులకు ఈ భావనను అంటగడుతున్నారని తెలిపారు. మత రాజకీయ జాఢ్యం పాకిస్తాన్, ఉత్తర భారతదేశంలో ఆందోళనకర స్థాయిలో పెరిగిపోయిందన్నారు.

రైతులు, మహిళలు, పేద వర్గాల సంక్షేమానికి కృషి చేసిన, మతాలకు అతీతంగా అందరినీ సమానంగా పాలించిన శివాజీని హిందూ జాతీయవాదిగా చిత్రీకరిస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. శివాజీ పాలనలో అనేక మంచి నిర్ణయాలను తీసుకున్నారని తెలిపారు. యుద్ధం జరుగుతున్న సమయంలో, సైన్యం ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తున్న సందర్భంలో అక్కడ పంట పొలాలకు నష్టం కలిగించవద్దని తన సైన్యాన్ని ఆదేశించారని వివరించారు. గామాల స్థాయిలో పంటలపై ఇష్టానుసారంగా వేసే పన్నుల విధానాన్ని రద్దు చేసి హేతుబద్ధీకరించిన రైతు శ్రేయోభిలాషి శివాజీ అని కొనియాడారు. యుద్ధంలో గెలిచిన సమయంలో ఇతర మతాలకు చెందిన మహిళలను బందీలుగా తీసుకొస్తే తన సైన్యాన్ని శిక్షించి ఆ మహిళలను తన తల్లులతో సమానమని చెప్పిన గొప్ప వ్యక్తి శివాజీ అని గుర్తు చేశారు.

వైద్య ఆరోగ్య సంస్థల నాణ్యత ప్రశ్నార్థకం!

న్యూఢిల్లీ: మంగళగిరి 'ఎయిమ్స్'తో సహా అయిదు ఎయిమ్స్ కేంద్రాలను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఆన్‌లైన్ ద్వారా అట్టహాసంగా ప్రారంభించారు. ఎయిమ్స్‌లో నాణ్యమైన వైద్య సేవల గురించి ఆయన చేసిన ప్రకటన వైద్య, ఆరోగ్య సంస్థల నాణ్యతపై పలు ప్రశ్నలను లేవనెత్తింది. ఆయన ప్రసంగానికి ముందు బెంగాల్‌లోని కల్యాణి ఎయిమ్స్ ప్రాంగణంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. కల్యాణిలో ఎయిమ్స్‌ను ప్రధాని ప్రారంభించడం ఇది రెండవసారి. 2021 జనవరిలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒకసారి కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు. కల్యాణి ఎయిమ్స్‌లో ఇప్పటికీ 'క్యాథ్ ల్యాబ్' ఇంకా పనిచేయడం లేదు. గుండె శస్త్రచికిత్స విభాగం ఇంకా ప్రణాళిక దశలోనే ఉంది. మౌలిక సదుపాయాలకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయని కళ్యాణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్‌జీ సింగ్ అంగీకరించారు. వైద్యుల కొరత ఉందన్నారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో మోడీ ప్రారంభించిన ఎయిమ్స్‌లోనూ మౌలిక సదుపాయాల కొరత ఉంది.

జాతీయ ఆరోగ్య సంస్థ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఢిల్లీలో మొదట స్థాపించబడింది. ఈసంస్థ దేశంలోనే కాక విదేశాలలో కూడా ఉన్నత స్థాయి వైద్య ,ఆరోగ్య పరిశోధనా సంస్థగా పేర్గాంచింది. 2004 నుంచి వివిధ రాష్ట్రాల్లో 'ఎయిమ్స్' నాణ్యమైన ఆసుపత్రులను నిర్మించడం మొదలైంది. పశ్చిమ బెంగాల్‌లోని కల్యాణి ఎయిమ్స్ ఏర్పాటుకు యుపిఎ-1 ప్రభుత్వ హయాంలోనే బీజం పడింది.

కళ్యాణి ఎయిమ్స్ 2019లో ఓపి సేవలతో ప్రారంభం కాగా, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఎయిమ్స్ 2018లోను, మంగళగిరి ఎయిమ్స్ విజయవాడలోని తాత్కాలిక క్యాంపస్‌లో 2018లో ఓపి సేవలు ప్రారంభించింది.

27న వైసిపి కీలక సమావేశం

- ఎమ్మెల్యే అభ్యర్థులు, మండల నాయకులు హాజరు
- దిశానిర్దేశం చేయనున్న సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార వైసిపి కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ నెల 27న మంగళగిరిలోని సికె కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఈ సమావేశానికి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలు, 25 పార్లమెంటు స్థానాల నుంచి పోటీ చేసే అభ్యర్థులతోపాటు మండలస్థాయి నాయకులతో భారీ సమావేశాన్ని నిర్వహించేందుకు వైసిపి అధిష్టానం నిర్ణయం తీసుకుంది. సాధారణంగా చివరి నిమిషం వరకు పోటీచేసే అభ్యర్థులు ఎవరనేది తేల్చరనే టిడిపి అధినేత చంద్రబాబు తన వైఖరికి భిన్నంగా ఎన్నికల షెడ్యూల్ కంటే ముందుగా మెజారిటీ సీట్లకు జనసేనతో కలిసి అభ్యర్థులను ప్రకటించడంతో వైసిపి అప్రమత్తమైంది. అందులో భాగంగానే ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే సిద్ధం బహిరంగ సభల ద్వారా ప్రచారాన్ని ప్రారంభించిన వైసిపి శ్రేణులకు ఎన్నికలకు దిశానిర్దేశం చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.

పవన్ రెండున్నరేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలి

- జనసేనకు 24 స్థానాలకు మించి గెలిచే సత్తా లేదా?
- హరిరామ జోగయ్య లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రెండున్నరేళ్లు ముఖ్యమంత్రిగా, చెరిసగం మంత్రి పదవులు దక్కినప్పుడే జనసేన కార్యకర్తలు సంతృప్తి చెందుతారని మాజీ మంత్రి హరిరామ జోగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం పవన్‌కల్యాణ్‌కు లేఖ రాశారు. పొత్తు ధర్మం ప్రకారం సీట్ల కేటాయింపు జరగలేదని, జనసేనకు 24 సీట్లు ఇవ్వడమేంటి? అంతకంటే మించి గెలిచే సత్తా లేదా? అని లేఖలో ప్రస్తావించారు. జనసేన కార్యకర్తలకు కావాల్సింది ఎమ్మెల్యే సీట్లు కాదని, పవన్ అధికారం చేపట్టడమేనని అన్నారు. పొత్తు ధర్మం ప్రకారం సీట్ల కేటాయింపులు జరగలేదన్నారు. జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయంగా బిసిలకు 50 శాతం, కాపులకు 25 శాతం, కమ్మలకు 4 శాతం, రెడ్లకు 6 శాతం సీట్లు దక్కాలన్నారు. సీట్ల పంపకం మిత్ర పక్షాల మధ్య ఏ ప్రాతిపదిక మీద చేశారని హరిరామ జోగయ్య ప్రశ్నించారు. ఒకరు సీట్లు ఇవ్వడం, మరొకరు సీట్లు పుచ్చుకోవడం పొత్తు ధర్మం అనిపించుకుంటుందా? అని లేఖలో ప్రస్తావించారు.

వైవిధ్య భారత్‌ను కాపాడుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

ఐక్యతతో కృషి చేసి పరిరక్షించుకొని, మరింత పటిష్టపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక వేళ మనం ఈ కృషి చేయకపోతే రాబోయే రోజుల్లో చింతించాల్సివస్తుందని ఆయన హెచ్చరించారు. ఇప్పుడు ఇవిఎంల విషయంలో చింతిస్తున్నట్లే రాజ్యాంగం విషయంలోనూ విచారపడాల్సివస్తుందని పేర్కొన్నారు. 'ప్రస్తుతం ప్రజల్లో ఓటింగ్ యంత్రాలపై నమ్మకం లేదు. ఇవిఎంల్లో అక్రమాలకు పాల్పడే అవకాశాలను కొట్టిపారేయలేం. సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది' అని ఆయన అన్నారు.

ఫాసిస్టు బాట పడుతున్న బిజెపి : ఏచూరి

లౌకిక, ప్రజాస్వామ్య భారత్‌ను ఫాసిస్టు 'హిందూ రాష్ట్ర'గా మార్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్ నిర్దేశంలో బిజెపి ముమ్మరంగా ప్రయత్నిస్తోందని సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. మనుస్మృతి భావజాలంతో అసమానతలు, అంటరానితనంతో కూడిన కులాధిపత్య సమాజాన్ని నిర్మించాలన్నదే వారి లక్ష్యమని పేర్కొన్నారు. 'రాజ్యాంగాన్ని ఆమోదించే సమయంలో ఈ జాఢ్యాలన్నిటిని మనం చరిత్రలో కలిపేశాం. బిజెపి ఈ రుగ్మతల దిశగా మనల్ని తిరోగమనం పట్టించేందుకు యత్నిస్తోంది. మనం దేశాన్ని ప్రగతిశీల వెలుగులతో పురోగమనం వైపు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాం. అందువల్ల ఇప్పుడు జరుగుతున్న పోరాటం భారత తిరోగమనాన్ని కోరుకుంటున్న మితవాద శక్తులకు, భారత పురోగమనం కాంక్షిస్తున్నవారికి మధ్య జరుగుతున్న పోరాటం' అని ఏచూరి అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, దానికి నేతృత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఏచూరి విమర్శించారు. ఇలాంటి వారిని ఓడించితీరాలని ఆయన కోరారు. దేశ పరిరక్షణ కోసం అమృతకాలాన్ని నిజమైన ప్రజల అమృతకాలంగా మార్చేందుకు భారత ప్రజలమంతా ఐక్యంగా పోరాడాలని, మన గౌరవాన్ని, మన వైవిధ్యతను, సమానత్వాన్ని పునరుద్ధరించుకోవాలని ఏచూరి పిలుపునిచ్చారు.

మార్పు పవనాలు వీస్తున్నాయి!

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు సాగారు. యాత్ర అసాంతం ఉల్లాసంగా, ఉత్తేజంగా సాగింది. రాహుల్, అఖిలేష్ సెల్ఫీ తీసుకుంటున్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ బిజెపి ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. సామాజిక మాధ్యమాల్లోనూ బిజెపిపై తనదైన రీతిలో విమర్శలు గుప్పిస్తూ అఖిలేష్ యాదవ్‌తో ఉన్న ఫొటోలను రాహుల్ పోస్టు చేశారు. 'మార్పు పవనాలు వీస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ మార్పునకు సిద్ధమైంది' అని రాహుల్ పేర్కొన్నారు. అఖిలేష్ కూడా సామాజిక మాధ్యమాల్లో భావోద్వేగరీతిలో స్పందించారు. 'స్నేహపూర్వక రథం ప్రేమతో నిండిన సామ్రాజ్యాన్ని చేరుకున్న సమయంలో విద్వేష రాజకీయాలు సమాధి కావాల్సిందే' అని ఆయన పేర్కొన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అన్ని పక్షాల లక్ష్యం ఒకటేనని, ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ఆ లక్ష్యమని అఖిలేష్ అన్నారు. ప్రతిపక్షాల ఐక్య వేదిక 'ఇండియా ఫోరం' ప్రధాన కర్తవ్యం బిజెపిని ఓడించడం, అంబేద్కర్ కలలను సాకారం చేయడం అని పేర్కొన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో యుపిలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ మధ్య సీట్ల సర్దుబాటు కుదిరిన నేపథ్యంలో రాహుల్ యాత్రలో అఖిలేష్ భాగం కావడం విశేషం. యుపిలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 17 స్థానాల్లోనూ, 63 స్థానాల్లో సమాజ్‌వాదీ, 'ఇండియా ఫోరం'లోని ఇతర పార్టీలు పోటీ చేయనున్నాయి. ఆగ్రాలో ప్రవేశించడానికి ముందు, రాహుల్ నేతృత్వంలోని జోడో న్యాయ్ యాత్ర అలీగఢ్ డివిజన్ నుండి అమ్రోహా, సంభాల్, బులంద్‌షహర్, అలీఘర్ మరియు హత్రాస్ మీదుగా సాగింది. ఈ ఏడాది జనవరి 14న మణిపూర్‌లో ప్రారంభమైన రాహుల్ యాత్ర వచ్చే మార్చి 20న ముంబయిలో ముగియనుంది.

ఆగని 'ఉక్కు' ప్రయివేటీకరణ కుట్రలు

- పోరాటానికి మరింత పదునుపెడుతున్న కార్మిక వర్గం
- 27న స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ నుంచి పాదయాత్ర

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తోంది. ప్లాంట్ పీకనొక్కేయడానికి అన్నిదారులూ మూసేస్తోంది. రోజువారీ అవసరాలకు సైతం ఒక్క రూపాయి పెట్టుబడి సమకూర్చడం లేదు. పైగా, ప్లాంట్‌కు చెందిన భూములను అమ్మకానికి పెట్టాలని, ప్లాంట్ నిర్వాహణలోని విద్యాలయాలను దశల వారీగా మూసివేయాలని కేంద్ర స్టీల్ మంత్రిత్వ శాఖ ఇటీవల స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి మౌఖిక ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో, కార్మికవర్గం పోరాటానికి మరింత పదును పెట్టేందుకు సిద్ధమవుతోంది. కేంద్ర సంస్థలైన ఒఎన్‌జిసి, హెచ్‌పిసిఎల్‌ల వర్తించిన విలీన విధానం 'ఉక్కు' రంగంలో స్టీల్‌ప్లాంట్-సెయిల్ మధ్య ఎందుకు అమలు చేయరు? కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై స్టీల్‌ప్లాంట్ సిఎండి హెచ్.ఓటితో సమావేశమై కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా ప్లాంట్‌కు సమకూరే అవకాశాల్లేవని, నగదును సమీకరించుకోవాలని సూచించిందని తెలుస్తోంది.

ఉక్కు పరిరక్షణకు ప్రత్యామ్నాయాన్ని పట్టించుకోని కేంద్రం

గతంలో హెచ్‌పిసిఎల్‌లో వాటాలను ఒఎన్‌జిసి సొమ్ముతో కొనిపించి రూ.27 వేల కోట్లతో హెచ్‌పిసిఎల్‌ను విశాఖలో విస్తరించారు. ప్రభుత్వ స్టీల్‌ప్లాంట్ అయిన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)ను రూ.లక్ష కోట్లతో విస్తరణ చేయడం ద్వారా 2030 నాటికి స్టీల్ ఉత్పత్తి దేశ అవసరాలకు తగ్గట్టు 300 మిలియన్ టన్నులకు విస్తరించాలని కేంద్ర స్టీల్ మంత్రిత్వ శాఖ విధానం. ఈ నేపథ్యంలో 20 మిలియన్ టన్నులకు విస్తరించాల్సిన లక్ష్యం వైజాగ్ స్టీల్‌కు ఉన్నందున సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా ఉక్కును లాభాల్లోకి తేవచ్చని కార్మికులు, కార్మిక సంఘాలు చెప్తోన్నా కేంద్రం పెడచెవిన పెడుతూ వస్తోంది.

స్టీల్ యాజమాన్యం చేస్తోన్న ప్రయత్నాలేమిటి?

ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలోని ఫోర్జ్‌డ్ వీల్స్ ప్లాంట్‌తోపాటు విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని మిగులు భూముల్లో కొంత భాగం అమ్మాలని 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్ణయం తీసుకుంది. ఈ అమ్మకం ద్వారా రూ.3,500 కోట్ల నుంచి రూ.4 వేల కోట్ల వరకూ నిధులు సమకూరనున్నాయని ఉక్కు యాజమాన్యం చెప్పింది. గాజువాక, పెదగంట్యాడ, హెచ్‌బి.కాలనీ వంటి చోట్ల నిర్వాసితుల కోసం సేకరించిన భూములు స్టీల్ ప్లాంట్‌కు ఉన్నాయి. వీటిల్లో 22.9 ఎకరాల్లో విస్తరించి ఉన్న 588 ప్లాట్లను, రెండు ఎకరాల్లో ఉన్న 76 నివాస గృహాలను అమ్మడం ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులు సమీకరించుకోవచ్చని యాజమాన్యం వాదన.

రూ.5 వేల కోట్ల గ్రాంటు ఇచ్చి 5 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలి : జె.అయోధ్యరామ్

ఉక్కు కర్మాగారం మనుగడ సాగించాలంటే కేంద్ర ప్రభుత్వం తక్షణం రూ.5 వేల కోట్ల రుణం ఇవ్వాలని, ప్లాంట్‌లో ఖాళీగా ఉన్న ఐదు వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. ఉక్కు ప్రయివేటీకరణను నిరసిస్తూ పోరాటాన్ని ఉధృతం చేయనున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే దశల వారీగా పాదయాత్రలు, కార్మిక ఆందోళనలు చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలైన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఎన్నికల సమయంలోనైనా కనీసం మోడీపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ఆయన ప్రశ్నించారు. స్టీల్ కార్మికుల నేతృత్వంలో ఆదివారం ఆగనంపూడి, గంగవరం, గంట్యాడ తదితర చోట్ల పాదయాత్రలు చేశారు. ఈ నెల 27న కూర్మన్నపాలెం ఆర్చ్ నుంచి జివిఎంసి వరకూ వేల మంది కార్మికులతో మహా పాదయాత్ర చేపడతామని, 28న నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతామని చెప్పారు.

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్టు కె శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార శాఖ కమిషనర్ ఎం హనుమంతరావు ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. శ్రీనివాసరెడ్డి రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం ఆయన ప్రజాపక్షం ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమితులైన కె శ్రీనివాసరెడ్డికి జర్నలిస్టు సంఘాల నేతలు, పలువురు సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచి ఆఫీసు: రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, ధృవ ఆర్కేడ్, నం.6-3-248/బి/1, నీవన్ నగర్, రోడ్ నం.1, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. కార్పొరేట్ & రిజిస్టర్డు ఆఫీసు: రూబి టవర్, 11వ అంతస్తు, నార్త్ వెస్ట్ వింగ్, ప్లాట్ నం.29, జె.కె.సమర్థ్ మార్గ్, దాదర్, ముంబయి-400028.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఏదైతే, స్లంప్ సేల్ రూపేనా దాని బిజినెస్ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్‌లోకి ఆర్‌సిఎఫ్ఎల్ ప్రవేశపెట్టబడినది, మార్చి 25, 2023న వాటాదారులచే చేసిన ప్రత్యేక తీర్మాణం మరియు తేది మార్చి 3, 2023 నాటి గౌరవ సుప్రీమ్ కోర్ట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశం, రిసొల్యూషన్ ఆఫ్ స్ట్రెస్డ్ అసెట్స్ కొరకు ప్రుడెన్షియల్ ఫ్రేమ్ వర్క్ పై తేది 7 జూన్, 2019 నాటి ఆర్‌బిఐ సర్క్యులర్ నం. ఆర్‌బిఐ/2018-19/203, డిబిఆర్ నం.బిపి.బిసి. 45/21.04.048/2018/2018-19 యొక్క నియమాలలో దాని లెండర్స్ ద్వారా **రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్ఎఫ్ఎల్)** యొక్క ఆమోదిత తీర్మాణ పథకం అనుసరించి రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్ఎల్)కు దాని ప్రాతిపదికన ముందుకుసాగుతుంది. మరియు ఏదైతే రుణగ్రహీత యొక్క రుణఖాతాలుకు సంబంధించిన అన్ని హక్కులు& బకాయిలు కలిగియుంది మరియు ఆర్‌సిఎఫ్ఎల్ కుకూడా బదిలీచేయబడినవి.

రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి (ఏఒ)గా క్రింది సంతకందారు ఆర్‌సిఎఫ్ఎల్ యొక్క ఆస్తి మరియు ఖర్చులతోపాటు ఇందు దిగువ పేర్కొన్నట్లు సెక్యూర్డ్ డెట్స్ రికవరీ కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద, దిగువ పేర్కొన్న రుణగ్రహీతల యొక్క దిగువ పేర్కొన్న ఆస్తుల కొనుగోలు కొరకు టెండర్లు/ కొటేషన్లు ఆహ్వానింపబడుచున్నవి. ఆస్తులు రీకోర్స్ లేని ప్రాతిపదికన మరియు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన ఆస్తులు విక్రయించుటకు ప్రతిపాదిస్తుంది.

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు పేరు & చిరునామా	విక్రయించబడుచున్న ఏదేని ఆస్తి రికవరీ కొరకు బకాయి	రిజర్వు ధర (ఆర్‌పి) & ధరావత్తు మొత్తాలు, పరిశీలన తేది	వేలం తేది, సమయం& వేదిక/ బహిరంగ కొటేషన్లు/బిడ్స్
4.	గీతా భవాని సింధియా చిరునామా: డోర్ నం.20-3/1-48సి/ఎఫ్ఎఫ్, పద్మావతి రెసిడెన్స్, ఫ్లాట్ నం.4ఎఫ్2, ఆర్.ఎస్.నం.97/7, వార్డు నం.21/4, కొత్త అసెస్మెంట్ నం.455099, అయోధ్య నగర్, విజయవాడ-520003. 2) ఎస్. కళ్యాణ చక్రవర్తి చిరునామా: డోర్ నం.20-3/1-48సి/ఎఫ్ఎఫ్, పద్మావతి రెసిడెన్స్, ఫ్లాట్ నం.4ఎఫ్2, ఆర్.ఎస్.నం.97/7, వార్డు నం.21/4, కొత్త అసెస్మెంట్ నం.455099, అయోధ్య నగర్, విజయవాడ-520003.	21 ఫిబ్రవరి, 2024 నాటికి రూ.53,05,531/- (రూపాయలు యాభై మూడు లక్షల ఐదు వేల ఐదు వందల ముప్పై ఒకటి మాత్రమే)	రిజర్వు ధర: రూ.21,00,000/- (రూపాయలు ఇరువై ఒక లక్షలుమాత్రమే). ధరావత్తు: రూ.2,10,000/-. పరిశీలన తేది: 12 మార్చి 2024న ఉ॥11.00గం.లు నుండి సా॥ 5.00గం.ల మధ్య.	15 మార్చి 2024న మ॥03.00గం.లకు, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, ధృవ్ ఆర్కెడ్, నం.6-3-248/బి/1, నవీన్ నగర్, రోడ్ నం.1, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.

ఆస్తి/ సెక్యూరిటీ ఇంటరెస్ట్ వివరాలు: డోర్ నం.20-3/1-48సి/ఎఫ్ఎఫ్, పద్మావతి రెసిడెన్స్, ఫ్లాట్ నం.4ఎఫ్2, ఆర్.ఎస్.నం.97/7, వార్డు నం21/4, న్యూ అసెస్మెంట్ నం.455099, అయోధ్యనగర్, విజయవాడ-520003 లో గల నివాసిత ఆస్తి యొక్క మొత్తం.

గమనిక: టాప్‌గా ఉన్న ముగ్గురు బిడ్డర్లపై అతని/అమె అభిప్రాయం పర్మిట్‌గా ఎఓ ఇంటర్ సె బిడ్డింగ్ నిర్వహిస్తారు.
2) బిడ్స్‌ను 14 మార్చి 2024న లేదా ముందుగా సీల్డు కొటేషన్లు/బిడ్స్‌ను దాఖలుచేయుటకు చివరి తేది& ప్రదేశం చిరునామా: అధీకృత అధికారి, **రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్,** 3వ అంతస్తు, ధృవ ఆర్కెడ్, నం.6-3-248/బి/1, నవీన్ నగర్, రోడ్ నం.1, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ కొదండ రాములు ఎ- ఫోన్: 9052003980.

నియమాలు & నిబంధనలు:
ఆసక్తిగల పార్టీలు హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా **రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్** పేరున తీసిన పేఆర్డర్/డిడి ద్వారా ధరావత్తు (ఇఎండి)తోపాటు (ఆస్తి చిరునామా) **"కొటేషన్ ఫర్ పర్చేస్ ఆఫ్ ప్రాపర్టీస్‌గా** ఎన్వలప్ పై పెద్ద అక్షరాలలో వ్రాసి సీలువేసిన వారి కొటేషన్/బిడ్‌ను పంపవచ్చును/దాఖలుచేయవచ్చును.
1) ధరావత్తుకు వడ్డీ ఇవ్వబడదు. గెలుపొందిన పార్టీల విషయంలో సర్దుబాటుచేయబడుతుంది మరియు అట్టి పార్టీ డిఫాల్టిచెందిన విషయంలో జప్తుచేయబడుతుంది.
2) ఏదేని విధంగా పూర్తిచేయని టెండర్లు/బిడ్స్ లేదా సంతకంచేయని లేదా కోరిన ధరావత్తు కొరకు డిడి/పిఓ ద్వారా ఆమోదంకానివి ఏఒ అభిప్రాయం మేరకు ఏకంగా ఖచ్చితంగా తిరస్కబడు ఆస్కారం ఉంటుంది.
3) పై చెప్పిన ఆస్తులు పై పేర్కొన్న రిజర్వు ధరకు తక్కువకు విక్రయించడదు.
4) గెలుపొందిన పార్టీ కోట్‌చేసిన మొత్తంలో 25%ను డిపాజిట్‌చేయవలెను, ఏదైతే మొత్తాలు హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా "రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున తీసిన పేఆర్డర్/డిడి ద్వారా అదే రోజు వెంటనే ధరావత్తు డిపాజిట్‌తో కలిపి డిపాజిట్‌చేయవలెను, మిగతా 75%ను అమ్మకం ఆమోదించబడిన తేది నుండి 15వ రోజున లేదా వ్రాతపూర్వకంగా క్రింది సంతకందారు అనుమతించిన పొడిగించిన వ్యవధిలోగా డిపాజిట్‌చేయవలెను. ఏఓ వారిదే చెల్లించుటకు వ్రాతపూర్వకంగా పొడిగించిన అతని/అమె ఏకైక నిర్ణయం ప్రకారం ఉంటుంది. నిర్ణయించిన తేదీలోగా చెల్లింపులుచేయుటలో విఫలంచెందినట్లైతే, ధరావత్తు మరియు అప్పటి వరకు చెల్లించిన మొత్తాలు ఏదేని నోటీసు ఇవ్వకుండానే జప్తుచేయబడతుంది మరియు ఆస్తులు తిరిగి విక్రయించబడుతాయి.
5) అట్టి అన్ని చెల్లింపులు హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా రియలన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున పేఆర్డర్ లేదా డిమాండ్ డ్రాఫ్టు రూపేన మాత్రమే చేయవలెను.
6) గెలుపొందిన పార్టీ స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు, పన్నులు, లెవీలు, మొ॥వంటి చట్టప్రకారం మరియు వర్తించు చిన్నపాటి వ్యయాలు అన్నింటిని అమ్మకం/కన్వీయెన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులను భరించవలసి ఉంటుంది.
7) అమ్మకం క్రింది ఆస్తులకు సంబంధించిన ఏదేని బాడీ లేదా ప్రభుత్వంకు ఏదేని చార్జీ/లైన్, రుణభారాలు, ఆస్తి పన్ను లేదా ఏదేని ఇతర బకాయిల కొరకు బాధ్యులు కారు.
8) వారి ఆఫర్‌ను పెంచుకొనుటలో గరిష్ట బిడ్డరుదారుచేత వారి ఆఫర్‌ను మెరుగుపరుచుటలో ఏఓ నెగోషియబుల్‌చేయు సంప్రదించు అధికారాలు కలిగియుంటారు మరియు దానిపై ఏ కారణంచూపకుండానే వేలం/అమ్మకంను/ఏదేని కొటేషన్‌ను ఆమోదించు లేదా తిరస్కరించు లేదా నిలిపివేయు/వాయిదావేయు/రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు.
9) అమ్మకం అనునతి ఆర్‌సిఎఫ్ఎల్ ద్వారా ఆమోదించబడుతుంది.
10) అమ్మకం యొక్క వేలం/ఆమోదం తేదీకి ముందు పూర్తిగా ఆర్‌సిఎఫ్ఎల్‌కు బకాయి మొత్తాలు రుణగ్రహీత చెల్లించిన, వేలం/అమ్మకం నిలిపివేయబడుతుంది.
11) ఏఓకు ఉన్న సమాచారం ప్రకారం, పై పేర్కొన్న ఆస్తుల పై ఏదేని ఇతర రుణభారాలు లేవు.
12) బిడ్ బదిలీచేయబడదు.
13) అమ్మకం నిర్వహించుటలో రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు 15 రోజుల నోటీసుగా కూడా ఈ ప్రకటనను భావించవలెను. ఒకవేళ రుణగ్రహీత పూర్తిగా బకాయిలు చెల్లించని పిమ్మట, కొటేషన్లు పొందుట ద్వారా లేదా ప్రైవేట్ అమ్మకం ద్వారా ఏదేని వ్యక్తికు ఆస్తులు అమ్ము అట్టి ఏదేని ప్రతిపాదన ఉన్నా, దానిని క్రింది సంతకందారుకు 7 రోజుల్లోగా సమాచారం ఇవ్వవలెను.

సార్ఫసీ యాక్ట్, 2002 క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
బిడ్ తెరుచు తేదీకి ముందు పూర్తి బకాయి మొత్తాలను రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు చెల్లించుటలో విఫలం చెందిన సెక్యూర్డ్ అసెట్స్ వేలంవేయబడుతుంది మరియు మిగతా బకాయి మొత్తాలు ఏవేని ఉన్నట్లైతే, వాటిని మీ నుండి వడ్డీ, ఖర్చులు మరియుచార్జీలతోసహా రికవరీచేయబడుతాయి.

తేది: 26.02.2024
ప్రదేశం: విజయవాడ
(అధీకృత అధికారి)
రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

మాట్లాడుతున్న నిమ్మగడ్డ రమేష్ కుమార్

ఓటు ప్రాధాన్యతపై కళాజాతా ప్రారంభం

ప్రజాశక్తి - మధురవాడ (విశాఖపట్నం)

'ఓటు వేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం' పేరిట ఓటుపై ప్రజలను చైతన్యపరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన కళాజాతా విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆదివారం ప్రారంభమైంది. తొలుత 12 మంది కళాకారుల బృందం వీధి నాటికను ప్రదర్శించింది. ఓటరులను చైతన్య పరుస్తూ నృత్యం చేస్తూ పాటలను, గజల్స్‌ను పాడారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ అధ్యక్షులు ఎల్‌వి.సుబ్రహ్మణ్యం, మాజీ ఎన్నికల కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేశారు. మేథావులు, విద్యావేత్తలు, వ్యాపారస్తులు ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. తిరుపతిలో ఓట్ల అక్రమాలపై ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలు కంటితుడుపేనని విమర్శించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వి.లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 'స్క్రీనింగ్' ప్రశాంతం

- 87 శాతం హాజరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) నిర్వహించిన గ్రూప్-2 పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రాథమిక పరీక్ష (స్క్రీనింగ్ టెస్ట్)కు 87.17 శాతం హాజరు నమోదైంది. 24 జిల్లాల్లో 1,327 పరీక్ష కేంద్రాల్లో 19,300 గదులను ఎపిపిఎస్‌సి ఏర్పాటు చేసింది. ఆదివారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరిగింది. 897 పోస్టులకు 4,83,525 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 4,63,517 మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. వీరిలో 4,04,037 మంది పరీక్షకు హాజరయ్యారు.

మొత్తం 22 వేల మంది ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు. పరీక్ష తీరును విజయవాడ ఎపిపిఎస్‌సి కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ పర్యవేక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఎపిపిఎస్‌సి కార్యదర్శి జె ప్రదీప్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 5-8 వారాల్లో పరీక్ష ఫలితాలను విడుదల చేస్తామని వెల్లడించారు. మెయిన్ పరీక్షలను జూన్/జులైలో నిర్వహిస్తామని ప్రకటించారు. పరీక్షల్లో ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని కమిషన్ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ మరో ప్రకటనలో పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో తప్పుడు అడ్మిట్ కార్డుతో ఒకరు పరీక్షకు హాజరయ్యారని, వారిని పట్టుకున్నామని వెల్లడించారు. ఈ వ్యవహారంపై పోలీసుల దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు.

విజయవాడలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో గ్రూపు-2 అభ్యర్థులను తనిఖీ చేస్తున్న పోలీసు

మార్చి 17న గ్రూప్-1 : సవాంగ్

గ్రూప్-1 పరీక్షలను మార్చి 17న నిర్వహిస్తామని ఎపిపిఎస్‌సి ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలున్నా.. గ్రూప్-1కు సెంటర్ల కొరత ఉండదన్నారు. పరీక్షలు వాయిదా పడతాయనే వదంతులు అభ్యర్థులు నమ్మొద్దని కోరారు. పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

రైతు పోరాటాలకు ఊపిరి 'నాగలీ ఆయుధమే'

- విల్సన్‌రావు రచించిన కవితా సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రైతు సమస్యలపై సానుభూతి చూపడమే కాకుండా వారి జీవన్మరణ సమస్యల పరిష్కారానికి చేస్తున్న పోరాటాలకు ఊపిరిగా విల్సన్‌రావు రచించిన "నాగలీ ఆయుధమే" కవితా సంపుటి నిలుస్తుందని కథా రచయిత అట్టాడ అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం తిలక్‌నగర్‌లోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సాహితీ స్రవంతి కన్వీనర్ కేతవరపు శ్రీనివాస్ అధ్యక్షతన పుస్తక పరిచయ సభ ఆదివారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ పోరాటం కేంద్ర ప్రభుత్వ పాలకులను భయకంపితులను చేస్తోందన్నారు. ఇటువంటి పోరాటాలకు సాహిత్యంతో అండగా నిలవడం కవులు రచయితల బాధ్యతని ఉద్ఘాటించారు. కవి రచయిత డాక్టర్ కెజి వేణు మాట్లాడుతూ వివిధ సామాజిక సమస్యల వల్ల ఆర్ద్రత ఆవేదనతో కూడిన ప్రతిస్పందనలే విల్సన్‌రావు కవిత్వం నిండా కనిపిస్తాయని అన్నారు. కరోనాని జయించిన మనిషిని అజేయుడని శ్లాఘించారని వివరించారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులపై 'ద్రవించిన కవి వళ్లంతా కళ్లు చేసుకో... జాగ్రత్త తల్లీ' అని హెచ్చరించారని గుర్తుచేశారు. అంబేద్కర్ యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు డాక్టర్ కె ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ రైతు, మహిళా, శ్రామిక, దళిత సమస్యలే వస్తువుగా అర్థవంతంగా సమకాలీన జీవనంపై ఆయన కవిత్వం 'నాగలీ ఆయుధమే' అన్నారు. సభలో చింతాడ రామారావు, విజికె మూర్తి, బాలభారతి, చింతాడ తిరుమలరావు, నెట్టిమి రమణారావు, బాడాన శ్యామల రావు, కంచరాన భుజంగరావు, పూజారి దివాకర్, డాక్టర్ ఎం బలరామనాయుడు, తంగి ఎర్రమ్మ మాట్లాడారు. ముందుగా కె షణ్ముఖరావు సభికులను ఆహ్వానం పలికారు. పి దివాకర్ వందన సమర్పణ చేశారు.

మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కారం

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీనరసింహ
- విజయనగరం జిల్లా కోర్టు భవన సముదాయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- విజయనగరం లీగల్, కోట

కక్షిదారులు న్యాయం కోసం వేచిచూడాల్సి న అవసరం లేకుండా మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించేందుకు న్యాయవాదులు ప్రయత్నించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి పమిడి ఘంటం శ్రీనరసింహ సూచించారు. విజయనగరంలో రూ.99.20 కోట్లతో నిర్మించతలపెట్టిన జిల్లా కోర్టు కాంప్లెక్స్ నూతన భవన సముదాయానికి ఆదివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల్లో మన దేశం ప్రపంచ లీడర్‌గా రూపొందుతోందని, ఈ దృష్ట్యా న్యాయవ్యవస్థలోనూ మార్పులు రావాల్సి ఉందని అన్నారు. న్యాయం కోసం సుదీర్ఘకాలం వేచిచూడాల్సిన పరిస్థితుల్లో మార్పు రావాలని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వంపై దృష్టి పెట్టి వివాదాల పరిష్కారంలో మెళకువలను న్యాయవాదులు తెలుసుకోవాలన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఇక్కడ చేపడుతున్న కోర్టు భవనాల నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలోని కోర్టుల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.186 కోట్లు కేటాయించిందని, తొలివిడతగా రూ.45 కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా రూ.30 కోట్లు అందజేసిందని తెలిపారు. మొత్తం రూ.75 కోట్లలో రూ.50 కోట్ల మేరకు పాత పనులకు బిల్లులు చెల్లించామని, మిగిలిన రూ.20 కోట్లను మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయాల్సి ఉందని అన్నారు. కార్యక్రమంలో హైకోర్టు జడ్జి యు.దుర్గాప్రసాదరావు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, జిల్లా పోర్టుఫోలియో జడ్జి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్జి బి.సాయికల్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపిక, రాష్ట్ర బార్ కౌన్సిల్ అధ్యక్షులు గంటా రామారావు, జిల్లా అధ్యక్షులు దామోదర్‌రావు, మాజీ అధ్యక్షులు కె.వి.ఎన్.తమ్మన్నశెట్టి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు భవన సముదాయ శంకుస్థాపనలో పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీనరసింహ, జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తదితరులు

నేటి పాలకులు అభివృద్ధిని దెబ్బతీశారు

- సిపిఎం జన శంఖారావం సభలో సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని సింగ్‌నగర్ ప్రాంతాలు అభివృద్ధి చెందాయంటే గతంలో కమ్యూనిస్టులు చేసిన కృషి ఫలితమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాలక పార్టీల ప్రతినిధులు ఈ ప్రాంత అభివద్ధిని దెబ్బతీశారని విమర్శించారు. విజయవాడలో సిపిఎం చేపట్టిన 'జన శంఖారావం' 4వ రోజు అజిత్‌సింగ్‌నగర్‌లో సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బాబూరావు మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి కృష్ణానది నుంచి నీటిని తీసుకురావడానికి ఎంతో కషి చేశారన్నారు. సింగ్‌నగర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి పోరాడి సాధించారని తెలిపారు. వాంబే కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జి కోసం ప్రస్తుతం ప్రజలు పోరాడుతున్నా ఇప్పుడున్న పాలకులు పట్టించుకోవడంలేదన్నారు. మధురానగర్ అండర్ బ్రిడ్జి సగంలోనే ఆగిపోయిందని, ఇది పాలకుల అసమర్థతను తెలియజేస్తుందని విమర్శించారు. మరో వైపు నగరాన్ని అభివద్ధి చేశామని ఎమ్మెల్యేలు, నగర మేయర్ ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏం అభివృద్ధి చేశారో?, ఎక్కడ అభివద్ధి చేశారో? చూపించాలని సవాల్ విసిరారు. పన్నులు పెంచడం, పింఛను ఎగ్గొట్టడం, భారాలు పెంచడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిలో లేదని విమర్శించారు. పేదలను ఊరికి దూరంగా తరిమేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు వివాదంలో ఉన్న భూములు ఇచ్చి స్థలాలు ఇచ్చేశామని ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. నగరంలో ఉన్న డిస్నీలాండ్ స్థలాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిస్నీల్యాండ్ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని, పట్టాలు ఇచ్చి.. రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిసుల బిజినెస్ పార్కు, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచి చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూలు 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన
ఇందుమూలంగా యావద్మందికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/లేదా సహ-రుణగ్రహీతకు, లేదా వారి చట్టబద్ధ వారసులు/ప్రతినిధులకు (రుణగ్రహీతలు)కు ప్రత్యేకించి ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)**కు తాకట్టుపెట్టబడినది, టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినది, వాటిని దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన **27.03.2024**న **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి.
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకం యొక్క ఏవేని వాయిదా/కొనసాగకపోవుట యొక్క కారణంలో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని సదరు **27.03.2024న సా.2.00గం.లకు ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్టు కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను బ్రాంచి చిరునామా: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గలేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008** వద్ద **26.03.2024**న లేదా ముందుగా సా.**5.00గం.**లలోగా అధీకృత అధికారికి దాఖలుచేయవలెను.
ఇందు దిగువ వివరించిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అది అక్కడనే"పై సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి విక్రయించబడుతుంది.

క్ర.సం.	రుణ ఖాతా నం. & బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనం రకం
1.	10605834	శ్రీ చిగురుపాటి శ్రీనివాస రావు, శ్రీమతి చిగురుపాటి శ్రీ భాగ్య లక్ష్మి.	Rs. 10,18,623/- 12-08-2023	Rs. 9,43,200/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై మూడు వేల రెండు వందలు మాత్రమే)	Rs. 94,320/- (రూపాయలు తొంభై నాలుగు వేల మూడు వందల ఇరువై మాత్రమే)	భౌతికం
2.	TCHHL08 03000100 084395	శ్రీ మోదెంటి దుర్గా ప్రసాద్, శ్రీమతి మోదెంటి రూపావతి.	రూ.29,16,115/- (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల పదహారు వేల ఒక వంద పదిహేను మాత్రమే)...............15.11.2022	Rs. 27,43,700/- (రూపాయలు ఇరువై ఏడు లక్షల నలభై మూడు వేల ఏడు వందలు మాత్రమే)	Rs.2,74,370/- (రూపాయలు రెండు లక్షల డెబ్బై నాలుగు వేల మూడు వందల డెబ్బై మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ (1): రిజిస్టర్డు సేల్ డీడ్ నం.3356/2019 ఆధారంగా, శ్రీ సి.శ్రీనివాస రావు పేరున ఉన్న ఎస్‌ఆర్‌ఓ నందిగామ, ఆం.ప్ర. చందర్లపాడు మండలం, ముప్పల గ్రామం, ముప్పల గ్రామ పంచాయతి ఏరియా, ఆర్‌ఎస్ నం.225/4, 225/5, ఎల్.పి.నం.28/2016, విస్తీర్ణం 150చ.గ.ల ప్లాట్ నం.23 యొక్క ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 40-00అ.ల వెడల్పు రోడ్డు, 30-0అ.లు, **పడమర:** రావూరి విశ్వనాథం & ఇతరుల ల్యాండ్ 30-0అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నం.24 యొక్క సరిహద్దు 45-0.అ.లు, **దక్షిణం:** ప్లాట్ నం.22 యొక్క సరిహద్దు 45-0అ.లు.

స్థిరాస్తి వివరణ (2): రిజిస్టర్డు సేల్ డీడ్ నం.2029/2017 ఆధారంగా శ్రీ మొండేటి దుర్గా ప్రసాద్ పేరున గల ఆం.ప్ర. కృష్ణా జిల్లా, నున్నా సబ్-రిజిస్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయతి ఏరియా, అంబాపురం గ్రామం వద్ద డోర్ నం.1-9 దగ్గర, ప్లాట్ నం.61, ఆర్.ఎస్.నం.99/4 మరియు 99/5ఎ, ఆర్.ఎల్.పి.నం.361/2010/విజిఎ లో 206.0చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను, 36.0చ.గ.ల ఉమ్మడి విస్తీర్ణంతోపాటు 800.0చ.అ.ల నిర్మాణ ఏరియాతో "లక్ష్మి శ్రీనివాస్ టవర్స్" యొక్క రెండవ అంతస్తులో తూర్పు వైపు ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2 యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు: ల్యాండ్ సరిహద్దులు: తూర్పు:** డి. రాజా గ ఓపాల రాజు మొ॥వారిచే ఇతరులకు విక్రయించబడిన ఆస్తి 34.0అ.లు, **దక్షిణం:** పి. వర ప్రసాదమ్మ ప్లాట్ నం.60, 54.6అ.లు, **పడమర:** 33.0అ.ల వెడల్పు రోడ్డు 34.0అ.లు, **ఉత్తరం:** పి. నరేంద్ర బాబు యొక్క ప్లాట్ నం.62, 54.6అ.లు. **ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్ & మెట్లు, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

వేలం వద్ద స్వయంగా వారి బిడ్స్‌ను సమర్పించవలసిందిగా ప్రజలందరినీ కోరబడుచున్నది. రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఇందుమూలంగా చివరి అవకాశం ఇవ్వడమేమనగా, ఈ ప్రకటన ప్రచురించిన **30 రోజుల్లోగా** తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లింగలరు విఫలం చెందిన ఏదైతే, షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడుతుంది. వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖరుతోసహా)తో, పై చెప్పినట్లుగా బకాయి మొత్తాలు చెల్లించబడినట్లైతే వేలం తేదీకి ముందు చెల్లించినట్లుగా అట్టి సెక్యూర్డ్ డెట్స్, వడ్డీ& ఖర్చులు వంటి మొత్తాలను చెల్లించిన రుజువును అధీకృత అధికారి సంతృప్తిచెందినట్లైతే, ఇ-వేలం నిలిపివేయబడుతుంది.
అమ్మకంతో సంబంధించిన ఏదేని అధికారి లేదా ఇతర వ్యక్తి ఏ డ్యూటీని కలిగిలేరు, అయితే నేరుగా లేదా పరోక్షంగా బిడ్ కొరకు, సేకరించిన లేదా ఏవేని వడ్డీ సేకరణలో స్థిరాస్తి విక్రయించబడుతుంది.
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2022లో సిఫారసుచేసిన షరతుల ప్రాతిపదికన మరియు దిగువ తదుపరి షరతులు పాటించుట ద్వారా విక్రయం ఉంటుంది. ఇ-వేలం అనునది ప్రతి సారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో 27.03.2024న మ.2.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య పోర్టల్ https://www.bankeactions.com **ద్వారా నిర్వహించబడుతుంది.**

నియమాలు& షరతులు:
1. ఇందు దిగువ షెడ్యూలులో సూచించిన వివరాలు క్రింది సంతకందారుకు తెలిసినంతవరకు చూపబడినవి, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులు లేదా ఒప్పులకు క్రింది సంతకందారు జవాబుదారుడు కారు. బిడ్ మొత్తాలు, బిడ్డరు అగుట, స్థిరాస్తికి ఏవేని ఉత్పన్నమైన ఏవేని వివాదాల సందర్భంలో, అధీకృత అధికారి నిర్ణయం మేరకు వేలంకు వేయబడుతుంది.
2. స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.
3. బిడ్ పెంపుదల మొత్తాలు: **రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే)**
4. ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ బ్రాంచీ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపంలో పై పేర్కొన్న ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చివేయబడుతుంది. ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుల కొరకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించవచ్చును.
5. బిడ్ చట్టబద్ధంగా అర్హత పొందిన అతని/ఆమె ఎప్పటికీ సమకూర్చబడిన గెలుపొందిన బిడ్డరుదారుగా గరిష్ట బిడ్డరుదారు ప్రకటించబడుదురు మరియు రిజర్వు ధరకు తక్కువగా బిడ్ మొత్తం ఉండకూడదని దయచేసి గమనించండి. స్పష్టంగా కనిపించిన ఆఫర్ ధరను గరిష్ట బిడ్‌గా అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఉంటుంది.
6. రికార్డు కారణాల కొరకు, అమ్మకం నిలిపివేయు/కొనసాగించకపోవుట అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఉంటుంది.
7. స్థిరాస్తిని పరిశీలించుట **ముందస్తు అనుమతితో 19.03.2024న ఉ.11గం.ల నుండి సా.5.00గం.ల మధ్య చేపట్టవచ్చును.**
8. గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడిన వెంటనే వారు అట్టి ప్రకటన వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్ మొత్తాలలో ధరావత్తు మొత్తాలతో కలిపి 25%ను అధీకృత అధికారికి 24గం.ల్లోగా డిపాజిట్‌చేయవలెను, అట్టి డిపాజిట్‌చేయుటలో డిఫాల్టిచెందిన, ఆస్తిని తిరిగి తాజా వేలం/అమ్మకానికి పెట్టబడుతుంది.
9. పై పేర్కొన్నట్లుగా ముందస్తు డిపాజిట్‌చేసిన, మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదం తేది నుండి 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన వారిచే చెల్లించవలసి ఉంటుంది. 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమేర్పడినచో, 15వ రోజుకు మరుసటి మొదటి దినముగా భావించవలెను.
10. పై పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన విషయంలో, ఆస్తి తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకంకు పెట్టబడుతుంది. ధరావత్తుతో పాటు డిపాజిట్ **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** చేత జప్తుచేయబడుతుంది మరియు డిఫాల్టిచెందినచో, ఆస్తికి సంబంధించిన అన్ని క్లెయింలు పోగొట్టుకుంటారు.
11. ఆస్తికి చెందిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి తెలిసిన ఏవేని రుణభారాలు వివరాలు: నిల్, క్లెయింలు ఏవేని ఆస్తికి ఫార్వర్డ్‌చేయబడుతుంది మరియు దీని నేచర్& వాల్యూ పైగల ఏవేని ఇతర తెలిసిన వివరాలు: నిల్. ఆసక్తిగల బిడ్డరుదారు ఆస్తి పన్ను, విద్యుత్ చార్జీలు మొ॥చట్టబద్ధ బకాయిలతోసహా ఆస్తిపై రుణభారాలకు సంబంధించిన సందేహాలను వారి స్వంత విచారణల ద్వారా తెలుసుకోవలెను.
12. **ఏవేని ఇతర వివరాలు కొరకు లేదా ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణ విధానం కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించండి: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్‌క్లోజర్, బ్లాక్ నం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038ను దాని కోర్డినేటర్ శ్రీ అరిజిత్ కుమార్ దాస్, 8142000725, 8142000066, 8142000062, ఇమెయిల్:** arijit@bankauctions.in **మరియు ఇమెయిల్:** info@bankauctions.in **లేదా మనీష్ బన్సల్, ఇమెయిల్ ఐడి:** Manish.Bansal@tatacapital.com **అధీకృత అధికారి మొబైల్ నం. 8588983696 పై సంప్రదించవచ్చును. దయచేసి మీ సందేహాలను వాట్సప్ నంబరు-9999078669 పై పంపగలరు.**
13. గరిష్ట బిడ్ మొత్తాలుగా ప్రకటించిన తరువాత గరిష్ట బిడ్డరుదారుచేత వర్తించబడు 1%లో టిడిఎస్ చెల్లించవలసి ఉంటుంది. ఓనర్/రుణగ్రహీతల పాన్‌లో గరిష్ట బిడ్డరుదారుచే డిపాజిట్‌చేయ అవసరం ఉంటుంది మరియు మా కంపెనీకి చాలాను దాఖలుచేయవలెను.
14. పై వివరాల కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ http://surl.li/qqxtf లో ఇవ్వబడిన దిగువ లింకును దయచేసి పరిశీలించండి.
15. దయచేసి లింకును కూడా దర్శించండి: https://www.tatacapital.com/property-disposal.html
దయచేసి గమనించండి: ఈ ఆస్తి అమ్మకం/వేలం కొరకు పేర్కొన్న యాక్షనింగ్ పార్టనర్ నుండి టిసిహెచ్ఎఫ్ఎల్ ఏదేని బ్రోకర్/ఏజెంట్‌ను నియోగించలేదు. ఆసక్తిగల పార్టీలు క్రింది సంతకందారున్ని లేదా అధీకృత అధికారిని ఈ విషయంలో ఏవేని సందేహాల కొరకు సంప్రదించవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది: 26.02.2024
సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

అక్షరం

ప్రజాశక్తి

www.prajasakti.com

facebook/prajasakti, twitter/prajasakti

4 | విజయవాడ
సోమవారం 26 ఫిబ్రవరి 2024



"ఒక మంచి ప్రసంగం
ఇవ్వటానికి నేను మూడు
వారాల ముందు నుంచీ
సన్నద్ధమవుతాను."

– మార్క్ ట్వెయిన్

ఉత్తరాంధ్ర ఆర్ద్ర స్వరం భుజంగరావు కవిత్వం

ఉత్తరాంధ్ర వేదన కథల్లో వ్యక్తమైనంత విస్తృతంగా కవిత్వంలో వ్యక్తం కాలేదనే భావనని తొలగించాలనే దఢ సంకల్పం నేడు ఉత్తరాంధ్ర కవుల్లో బలంగా ఉంది. పాయల మురళీకృష్ణ, లండ సాంబమూర్తి, బాల సుధాకర్ మౌళి వంటి కవుల కార్ఖానా ఇక్కడ పురుడు పోసుకుంది. రెండు దశాబ్దాలుగా కవిత్వం రాస్తూ, ఇటీవల 'నీటి గింజల పంట' కవితా సంపుటి వెలువరించిన కంచరాన భుజంగరావు కూడా ఈ వరుసలోనే కనిపిస్తారు. ప్రపంచీకరణ ప్రభావంతో ప్రపంచం ఒక కుగ్రామం అయిపోయిందనుకునే వాళ్ళే ఎక్కువగా కనిపిస్తారు. కానీ, సాంకేతిక, భాషా, సంస్కృతీ ఆదానాల ప్రభావం వల్ల అన్నీ విధాలుగా గ్రామాలు తుడిచిపెట్టుకుపోతున్నాయని ఆవేదన చెందేవారు అరుదు. అలాంటి స్వరాలకు ప్రతినిధి కంచరాన భుజంగరావు.



పుస్తకం

"వేళ్ళు నాగళ్ళుగా దున్నే తత్వం అతనిది. దేన్నీ దేన్నుంచీ విడదీయకుండా కలగలపి ముద్దజేసి ఇచ్చే తత్వం అతనిది. ఆ పరంపరలో కంచరాన భుజంగరావు కొత్త గొంతుక, తర్ఫీదయిన గొంతుక." అని ప్రముఖ కవీ, విమర్శకుడూ శివారెడ్డి చెప్పిన మాటలు భుజంగరావు కవిగా ఎదగడానికి, తన చుట్టూ ఉన్న పరిస్థితుల మధ్య ఎంత సంఘర్షణను అనుభవించాడో తెలియజేస్తాయి. విభిన్న సామాజికాంశాల తోరణంలా ఈ కవితా సంపుటి దర్శనమిస్తుంది. 20కి పైగా వైవిధ్యాంశాల్ని ఇందులో పొందుపరిచాడు కవి. ప్రధానంగా ఉత్తరాంధ్ర దుస్థితి, పల్లెల అస్తిత్వం, రైతుల దయనీయతలతో పాటు కవిత్వ రచనకు తాను పడిన సంఘర్షణ, కవిత్వంతో తన ప్రయాణానికి సంబంధించిన ప్రస్తావన ఈ కవితల్లో ఎక్కువగా దర్శనమిస్తాయి.

ఈ సంపుటి ప్రారంభ కవిత 'మౌనమే మట్టి రహస్యం.' పూలు, ఆకులు, నీరు అన్నీ తమ గొప్పతనాన్ని చాటుకునేలా ధ్వనుల్ని చేస్తున్నా అన్నింటికీ మూలమైన మట్టి మాత్రం మౌనంగా తన విధిని కొనసాగిస్తూ ఉంటుందంటాడు కవి.

"మట్టి / మౌనంగా ఒదిగిపోయింది
సష్టికి జీవం పోస్తూ....!"

నిశ్శబ్దంగా సృష్టికి జీవం పోస్తున్న మట్టి గొప్పతనాన్ని గమనించేది కర్మసాక్షి అయిన ఆ సూర్యుడు మాత్రమేనంటాడు.

జీవుల మనుగడకు, వికాసానికి ప్రాథమికంగా మట్టే అవశ్యకమని 'ఉదాహరణనౌతా' కవితలో.

"జీవనిర్జీవ సంపదల్ని పదిలంగా దాచి ఉంచిన
మట్టి మహాపేటిక రహస్యాలను గాలిస్తాను
.. ..
పరిశీలించిన ప్రతి చోటా.... పరిశోధించిన ప్రతిసారీ....
బతుకు భూమిక మట్టేనని గ్రహింపుకొస్తాను
ఏ నాగరికతల వికాస వేదికయినా మన్నేనని
నిరంతరాయంగా ఎలుగెత్తుతాను
తడి స్పర్శకు పులకల మొలకయ్యే తల్లితనానికి
నన్ను నేను ఒక ఉదాహరణగా మలచుకుంటాను."

అంటాడు ఈ కవి. మట్టే నాగరికత వికాసాన్ని పరిఢవిల్లేలా చేస్తుందని వివరిస్తాడు. బిడ్డ మరణాన్ని చూసి ఆగిన తల్లి గుండెలాగా చెట్టు చనిపోయిన వెంటనే మట్టి కూడా మరణిస్తుందని తెలిపిన కవిత 'మట్టీ... చెట్టూ'. చెట్టు మరణిస్తూ తన స్థానం భర్తీ చేయడానికి వేరొక మొక్కకు జీవం పోయమని మట్టితో చెప్పాలనుకుంది. ఆ మాటలు చెవిన పడకముందే మట్టి కూడా తనువు చాలించిందని వర్ణించటం మట్టికి చెట్టుకి ఉన్న ఆవినాభావ సంబంధాన్ని తెలియజేస్తుంది.

ఉత్తరాంధ్ర దయనీయ స్థితి భుజంగరావు కవిత్వంలో కళ్ళకి కడుతుంది. ఎన్నో ప్రకతి వైపరీత్యాల నడుమ నలిగిపోతున్న ప్రాంతం ఇది. కవితా సంపుటి శీర్షికయిన 'నీటి గింజల పంట' కవిత ఈ దుస్థితికి అద్దం పడుతుంది.

"బబుల్ ర్యాపర్లో చుట్టినా
పగిలిపోదనే భరోసా లేని
గాజు వస్తువు కొరియర్ పార్శిల్లాంటిదే
మా బతుకుల్ని కూల్చే
తుపాను కర్మాగారపు అలలపోటు–
మేతకొచ్చే మేఘాలే తప్ప
కురిసిపోయేవేవీ ఇటు చూడని
చినుకు భ్రమల వరదగుడి!" (పుట. 36)

వర్షాధారిత వ్యవసాయాన్ని నమ్ముకుని పంటలు ఎండిపోయి నష్టపోతున్న దౌర్భాగ్యం వల్ల, కొద్దో గొప్పో పంట చేతికి అందొచ్చే వేళ తుపాన్లు దానిని తినిపోతుంటే నిస్సహాయత వల్ల ఇక్కడి రైతులు నేలకొరుగుతున్నారు. తమతో ప్రకృతి కూడా ఆటలాడుకుంటుందని వాపోతాడు కవి.

ఆర్థికంగా, కళల పరంగా అత్యుత్తమ దశని చూసిన ఉద్దానం ప్రాంతం నేడు కన్నీటి నేల అయింది. ఈ కష్టాన్ని కవి 'నవ్వు మరచిన నేల' కవితలో చెప్పిన తీరు హృదయాలను ద్రవింపజేస్తుంది.

"నేటికి ముప్పయ్యేళ్లు పైనే కావస్తోంది
పమిడి నిద్దానం, పసిడి ఉద్దానం కళ తప్పింది
ప్రతి పల్లె పీనుగుల పెంటయ్యింది
.. ..
ఈ నేల ఇప్పుడొక నిస్సారమైన చోటు
దూల పురుగు కమ్మేసిన
పూతలేని మునగచెట్టు
.. ..
పాలకులారా! అధికారులారా!
మీ రాజ్యాలను మీరేలండి!
మా కర్మానికి మమ్ము ఒగ్గేసిందానికి మీరేలండీ!" అంటాడు ఈ కవితలో.

అంతుపట్టని కారణంతో కిడ్నీ వ్యాధి మహమ్మారి ఉద్దానం ప్రాంతన్నంతా తుడచిపెట్టేస్తోంది. ప్రభుత్వాలకి వీరి వ్యథ పట్టదు. అందుకే కవి మీ రాజ్యాలను మీరు పరిపాలించండి. మాపాటికి మమ్మల్ని వదిలే దానికి మీరు మాకు ఎందుకండీ? అని చివర్లో సుతిమెత్తని చురకంటించాడు. ఈ ప్రాంతంలో బతకలేక వేరే ప్రాంతాలకు వలసపోతూ ఓడల్లో పనిచేస్తున్న యువత జీవితాన్ని 'పడవ కాసిన ఎన్నెల మా యవ్వనం!' అనే ఏకవ్యాక ప్రయోగంతో ఏకరువు పెట్టాడు కవి.

ఉత్తరాంధ్రలో వేల ఎకరాల మెట్ట, బంజరు భూములే కనిపిస్తాయి. విత్తడానికి చేసిన అప్పుకి, చేతికొచ్చిన పంటకి మధ్య అంతరం సన్నకారు రైతు మెడకి ఉరి బిగిస్తోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తరుగుతున్న వ్యవసాయం, భూములు అమ్మినా తీరని బాధ్యతలు వంటి ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. వీటన్నింటినీ ఈ కవి "నాగలి జెండా పట్టుకొని" కవితలో నిక్షిప్తం చేశాడు.

"బుక్కెడు బువ్వకు / హామీ పడలేనపుడు
ఎటూ పాలుపోక / వలస చితి మీద
సగం కాలి పైకి లేచిన / జీవశ్చవం కడనాడుల్లో
పరుగాపని నెత్తుటి బొట్టు / మా దినం కూలికి ఆఖరి మెట్టు" అంటూ వలస బతుకుల హృదయ విదారక పరిస్థితిని వివరించాడు. ఉత్తరాంధ్ర పల్లె దు:ఖాన్ని కూడా ప్రత్యేక కవితల ద్వారా ఉటంకించటం ఈ కవితా సంపుటిలో కనిపించే మరొక విశేషం.

భుజంగరావు కవి నుంచి రైతుగా పరిణామం చెందాడా? రైతు నుంచి కవిగా రూపాంతరం చెందాడా? అనే అనుమానం కలుగుతుంది రైతుల కష్టాన్ని అతడు వర్ణించిన తీరు చూస్తే. కొన్ని కవితల్లో అతడు రైతు కవిగా దర్శనమిస్తే, కొన్ని కవితల్లో కవితా సేద్యంలో తలమునకలయిన రైతుగా కనిపిస్తాడు.

"నాగలి వెంట నడిచేకవి" కవితలో
"ఓ కవిగారు / ఏ కవితలో చూసినా
ఒకే విషయాన్ని వలపోస్తుంటారు
.. ..
చివుళ్ళు పచ్చగా ఉన్నా
చేవ చచ్చిన మొదళ్ల రూపాన్ని
అక్షరాల అద్దంలో చూపుతారు
.. ..
మట్టి మడతల్లో గుబాళింపులున్నా
దూక్కిలో రాలే
కన్నీటి చుక్కల కథ ఏమిటో వివరిస్తారు
/ ఈ కవిగారికి ఒకసారి
తాను తినే అన్నం మెతుకు మీద
నాగలి కనిపెట్టినవాడి
అస్థిపంజరం కనిపించిందట
అప్పటి నుండి అతడు
నాగలి వెంటే నడుస్తున్నాడు" అంటూ చెప్పటంలో కవి లోకం చూపుని కాదని తనదైన దృష్టితో విషయావగాహనకి వచ్చినట్టు తెలుస్తుంది. కవులకి రైతులు ఎక్కడెక్కడో కనిపిస్తే, భుజంగరావుకి మాత్రం తాను తినే మెతుకు మీద అస్థిపంజరంగా కనిపించటం బహుశా ఇంకెవరూ దర్శించలేని ప్రదేశమే!

దేశం ఆకలి తీర్చే రైతన్న కష్టానికి చీకటి చట్టాల బరువు మరింత కుంగుబాటుని కలిగిస్తుందని బాధ్యతగాల పౌరులుగా మనమంతా ప్రశ్నించవలసిన అవశ్యకతని ఎలుగెత్తుతాడు "విత్తు దీపాలు వెలిగించేవాడి కోసం" అనే కవితలో. రైతు చట్టాల అన్యాయాన్ని ఎదిరించడానికి దేశ రాజధాని నడిబొడ్డులో పోరుబాట పట్టిన రైతుల ధీరత్వాన్ని తలచుకుంటూ "కెరటం చూపిన దారిలో" కవితను అల్లాడు.

అపురూప అనుబంధాల్ని, మధురానుభూతుల్ని మేళవిస్తూ కవి తన కూతురిని గురించి రాసిన "మా మిఠాయి పంట", తన తండ్రి గురించి రాసిన "చెమట పూల చెట్టు". "పెరట్లో చింత చెట్టు" కవితలు సంపుటికి మెరుపునందించాయి. కవిత్వ రచనకు తాను చేసిన యుద్ధం, మార్క్స్ ఆలోచనలు, పెట్టుబడిదారీ విధాన వ్యతిరేకత, స్త్రీవాదం, యుద్ధ నిరసన, మాతృభాషపై ప్రేమ, జనసామాన్యుల దృష్టికోణంలో అమృతోత్సవ్, సాంకేతిక చెరసాలల్లో చిక్కిన బాల్యం, కరోనా విజృంభణ, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ, పర్యావరణం, నాయకుల భాష ... ఇలా ఎన్నో వైవిధ్య అంశాల సమాహారంగా మొలకెత్తిన ఉత్తరాంధ్ర ఆర్ద్ర స్వరమే కంచరాన భుజంగరావు "నీటి గింజల పంట". అందరూ చదివి హత్తుకోవాల్సిన మానవీయ కవిత్వం!

– డా. కె.ఉదయ్ కిరణ్,
డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం,
94941 88200

పచ్చని పొద్దు పొడుపు

మనమంతా నింపాదిగా
కవిత్వం రాసుకుంటున్న సమయాన
వాళ్ళు అన్నం మూట భుజానికెత్తుకుని
ప్రపంచంలోనే బలమైన
సైన్యంతో పోరాటానికి సిద్ధపడి వచ్చారు

మనమంతా నింపాదిగా
పెదాలు కదుపుతున్న సమయాన
వాళ్ళు తమకు ఉన్నదాంతో
బయల్దేరి రుతువులకెదురు
నిలిచి పోరాటానికి
సిద్ధపడి వచ్చారు!

మనమంతా నింపాదిగా
నడుచుకుంటూ అడుగులు
లెక్కలేస్తున్న సమయాన
వాళ్ళు లక్షలాదిగా
ఈ దేశ మనువుకు ఎదురు తిరిగి
రాజధానిని చుట్టుముట్టారు

వాడు దారి పొడుగునా
ముళ్ళ కంచెలు పాతి
కాంక్రీట్ దిమ్మలతో అడ్డుకో జూస్తే
నాగళ్ళు భుజానేసుకుని
మరోసారి ఎదురు నిలిచారు

ఈ దేశ నుదుటిపై వాళ్ళు
పచ్చని పొద్దు పొడుపులు

నువ్వింక వారి వరి పొలానికి
కాపలాదారుగా
పరుగున వస్తావా?

– కెక్యూబ్ వర్మ
94934 36277

స్పర్శ

రాత్రి .. మగతలోంచి
మెల్లగా మేలుకుంటోంది
కిటికీకి చుట్టుకున్న
లేతపూల వాసన
చిరునవ్వుతో పలకరించింది

ఆకాశాన్ని అందుకోవాలని
పైపైకి ఎగిరిన పక్షి ఒకటి
అలసిపోయి
చెట్టు గుబురులో దాగి
సేదదీరుతోంది!

కూలిన శిథిలాల కింద
కనుపాపలని వెలికితీసి
కలలు కనేందుకై
కొద్దికొద్దిగా తొలగుతున్న శూన్యం
ఆశల వసంతానికి
వేదికను సిద్ధపరుస్తోంది

ప్రేమించడం నేర్పిన నిన్నటి స్పర్శ
బతుకును ప్రేమించడం నేర్పుతోంది
ముక్కలైన హృదయాన్ని
ఒడిలోకి చేర్చుకొని
ఓదార్పుగా కలిపి కుడుతుంది!

– సునీత గంగవరపు
94940 84576

పతన దృశ్యం

పనికిరాని వార్తలు
పతాక శీర్షికలై తళుకులీనుతున్నవి
బట్టబయలు కావలసిన వార్తలు
బుట్ట దాఖలవుతున్నవి
పత్రికల కంటే కరపత్రాలే నయం
మీడియా ప్రయాణం ప్రహసనమవుతున్నది

అసంబద్ధ చర్చలు
అనవసర రాద్ధాంతాలు
మాట్లాడాల్సిన అంశాలన్నీ మరుగు పరిచి
ఎక్స్‌క్లూజివ్ పేరా కాలయాపన చేస్తూ
టీఆర్పీల ఉచ్చులో చిక్కి
ఉరి బిగించుకున్న మైకు గొంతులు

కాలనేత్రమై వెలిగాల్సిన కెమెరా కన్ను
కుహన రాజకీయ కుతంత్రంలో
కూలుతున్నదా? కుములుతున్నదా?
లేక కులుకుతున్నదా?
ఆస్తులపై ఆకలితో ఆత్మను అమ్ముకున్నదా?

యూట్యూబర్ల మనసుల్లో
దొంగలు పడ్డారా?
సామాజిక మాధ్యమాలు
భలే స్తబ్దుగున్నాయి ఎందుకు?

ప్రళయకాల పాలనేత్రుడై
ప్రభవించాల్సిన పాత్రికేయ రంగం
పుడమి పుత్రుల పాలిట
పక్షపాత వైఖరి న్యాయమా?

రామ ప్రాణ ప్రతిష్టకు జరిగిన ప్రచార పర్వం
రైతు పోరాటపథంలో కనబడటం లేదెందుకు?
పెట్టుబడిదారీ పంజరంలో చిలుకైందా? లేక
పాలకుల పాదాల వద్ద పావనమౌతుందా?
పాలను నీళ్లను వేరు చేసేది కదా పాత్రికేయం!

– డా.ఎడ్ల కల్లేశ్
98667 65126

బాలల నవలల పోటీకి పునరాహ్వానం!

విశాల లలిత– కౌమార బాలల సైన్స్ ఫిక్షన్ నవలల పోటీకి మేం ఇచ్చిన గడువు లోపల తగిన ప్రతిస్పందన రాలేదు. అందువల్ల కొన్ని మార్పులతో ఈ పోటీ తేదీని పొడిగించి పునరాహ్వానిస్తున్నాం. బహుమతుల విషయంలో కూడా ఆకర్షణీయమైన మార్పులు చేశాము. ఇదివరకే అందిన రచనలను పరిశీలనకు తీసుకుంటాం.

ఈ పోటీకి పంపించే నవల ఏ 4 సైజులో టైపులో 50- 60 పేజీలకు మించరాదు. చేతి రాతతో కూడా పంపించవచ్చు. రచయిత పేరు హామీ పత్రంపై మాత్రమే ఉండాలి. రచనలు పోస్టు/ కొరియర్ ద్వారా మాత్రమే పంపించాలి. రచనలు చేరటానికి చివరి తేది : ఆగస్టు 1, 2024. న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన రెండు ఉత్తమ నవలలకు ఒక్కొక్క నవలకు రూ.10 వేలు చొప్పున బహుమతులు ఉంటాయి.

రచనలు పంపాల్సిన చిరునామా : డా. వి.ఆర్.శర్మ, 304, ఎండికోన్ కౌంటి అపార్ట్మెంట్, జెక్ కాలనీ, వీధి నెం: 2, సనత్ నగర్, హైదరాబాదు – 500018. ఫోన్లు : విఆర్ శర్మ 91778 87749, గరిపెల్లి అశోక్ 98496 49101

కవిసంధ్య కవితల పోటీ 2024 ఫలితాలు

కవిసంధ్య ఆధ్వర్యంలో డా. భట్టిప్రోలు దుర్గాలక్ష్మీ ప్రసన్న స్మారకార్థం నిర్వహించిన కవితల పోటీ ఫలితాలు ప్రకటించారు. ప్రథమ బహుమతి : రూ. 3000, ఖండిత శిరస్సుల ప్రశ్న– బి. కళాగోపాల్; ద్వితీయ బహుమతి : రూ. 2000, యుద్ధలిపి –ఆవాల శారద; తృతీయ బహుమతి : రూ. 1000, ఒంటరిరేవు – చొక్కర తాతారావు, విశాఖపట్నం గెలుపొందారు. దేశరాజు, కుందుర్తి కవిత, రాజేశ్వరరావు లేదాళ్ల, లోగిశ లక్ష్మీనాయుడు, కె.దాసుబాబు, దాసరి మోహన్, నేలపూరి రత్నాజీ, పొత్తూరి సీతారామరాజు ప్రోత్సాహక బహుమతులు పొందారు. ప్రముఖ కవి, సీనియర్ పాత్రికేయులు యార్లగడ్డ రాఘవేంద్రరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. మార్చి 24 ఆదివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాదులోని రవీంద్ర భారతి సమావేశ మందిరంలో జరిగే సభలో బహుమతీ ప్రదానం ఉంటుంది.

– దాట్ల దేవదానం రాజు, కన్వీనర్, కవితల పోటీ
– శిఖామణి, అధ్యక్షులు, కవి సంధ్య

పురస్కారాలు - 2024కు ఆహ్వానం

ఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న 'దశమ పుస్తక పురస్కారాలు' ఈ సంవత్సరం కూడా ప్రదానం చేయాలని కమిటీ నిర్ణయించింది. పరిశీలనకు రాష్ట్రేతర / ఉభయ తెలుగు రాష్ట్రాల రచయితల నుంచి 2023లో ప్రచురించిన పుస్తకాలను ఆహ్వానిస్తున్నాం. పురస్కారాలు : శ్రీ మక్కెన రామ సుబ్బయ్య కథా పురస్కారం, ఆచార్య నెల్లుట్ల కవితా పురస్కారం, డా.కె వి రావు కవితా ప్రక్రియ పురస్కారం, సాహితీ పురస్కారం (వ్యాసాలు / సమీక్ష / విమర్శ), బాలసాహిత్య పురస్కారం (కథ, కవిత, గేయ సంపుటులు), విజ్ఞాన / మనోవైజ్ఞానిక పుస్తక పురస్కారం. రచయితలు తమ పుస్తక ప్రచురణలను మూడేసి (3) ప్రతులను ఈ కింది చిరునామాకు 8-4-2024 లోగా పంపగోరుతున్నాం. పురస్కార గ్రహీతలు ఒక్కొక్కరికి రూ. 7 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తాం. **పుస్తకాలు పంపాల్సిన చిరునామా : డా.మక్కెన శ్రీను, అసోసియేట్ డీన్, కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, గరివిడి, విజయనగరం జిల్లా – 535 101.**

రంగనాయకమ్మ సాహిత్య పురస్కారానికి రచనల ఆహ్వానం

శ్రీలేఖ సాహితి, వరంగల్లు వారు 2023 సంవత్సరానికి విశిష్టాద్వైత సాహిత్యానికి చెన్నమనేని రంగనాయకమ్మ గారి స్మారక సాహిత్య పురస్కారం ఇవ్వడానికి నిర్ణయించింది. ఈ పురస్కారము విశిష్టాద్వైత పద్యకావ్యాలు, వ్యాససంపుటాలు పంపవచ్చు. ఇవి 2019 – 23 మధ్య ప్రచురించబడి ఉండాలి. సంకలనాలు, అనువాదాలు పరిశీలించబడవు. పరిశీలన నిమిత్తం నాలుగు ప్రతులు 29 ఫిబ్రవరి 2024 లోగా పంపాలి. పురస్కార గ్రహీతకు వచ్చే ఉగాదికి పురస్కారం కింద రూ.5000, శాలువా, మెమెంటోతో సత్కారం ఉంటుంది. **పుస్తకాలు పంపాల్సిన చిరునామా : డాక్టర్ టి. శ్రీరంగస్వామి, అధ్యక్షులు, శ్రీలేఖసాహితి, ఇం.నెం. 27-14-53, లిటిల్ సోల్జర్స్ స్కూల్ లేన్, మండల కార్యాలయం ఎదురుగా, హసన్‌పర్తి – 506371, హన్మకొండ, తెలంగాణ. ఫోన్ నెం. 99498 57955.**

– డా. టి.శ్రీరంగస్వామి, అధ్యక్షులు, శ్రీలేఖసాహితి

మార్చి 3న పెనుగొండలో జలకవనం

సాగునీరు, తాగునీరు సమస్యలను కవిత్వంగా వినిపించేందుకు మార్చి 3, 2024 తేదీన అనంతపురం జిల్లా పెనుగొండలో జలకవనం నిర్వహిస్తున్నాం. పెనుకొండలోని గగన్ మహల్‌లో ఆరోజు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ ఈ కార్యక్రమం ఉంటుంది. ఇందులో రాష్ట్రం నలుమూలల నుంచి కవులూ గాయకులూ పాల్గొని నీటి కష్టాలను కవితలుగా, పాటలుగా వినిపించవచ్చు. ఇక్కడ చదివిన కవితలన్నింటినీ సంకలనంగా తీసుకువస్తాం. పాల్గొన్న ప్రతి వొక్కరికీ ప్రసంశాపత్రాలు అందిస్తాం. **వివరాలకు, మీ పేర్ల నమోదుకు ఏ.హరి కన్వీనర్ 94913 55200, పి.రాజశేఖర్ రెడ్డి కో–కన్వీనర్ 9441508510 నెంబర్లలో సంప్రదించవచ్చు.**

– కెంగార మోహన్, సాహితీస్రవంతి

మార్చి 3న నెల్లూరులో అక్షరోత్సవం

చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్ హాల్లో మార్చి 3న ఆదివారం ఉదయం 10 గంటలకు 'అక్షరోత్సవం' సాహితీ కార్యక్రమం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షులు డా.నందమూరి లక్ష్మీపార్వతి హాజరవుతారు. కవిసంగమం ఉద్యమ సారథి యాకుబ్‌కు ఫౌండేషన్ ప్రధాన అవార్డును; ప్రముఖ కవి బంగార్రాజు కంఠకు, మల్లెతీగ కలిమిశ్రీకి ఫౌండేషన్ సాహిత్య పురస్కారాలను అందజేస్తారు. మాడభూషి సంపత్ కుమార్, శ్రీరామకవచం సాగర్, బీరం సుందరరావు పాల్గొంటారు. కార్యక్రమానికి ముందు కవి సమ్మేళనం, అనంతరం కవులకు ఆత్మీయ సత్కారం వుంటాయి.

– చిన్ని నారాయణ రావు, 94402 02942

3న పల్లిపాలెంలో కథా గౌరవ సభ

మార్చి 3, 2024వ తేదీన యానాం దరి గల పల్లిపాలెంలోని ఆంధ్రీ కుటీరంలో కథాగౌరవ సభ జరుగుతుంది. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమవుతుంది. ఈ ఏడాది కథాగౌరవ పురస్కారాన్ని ప్రముఖ రచయిత చింతకింది శ్రీనివాసరావుకు అందిస్తారు. ఆకుల మల్లేశ్వరరావు, ఎండపల్లి భారతి, అనిల్ డ్యానీ, వంశీకృష్ణ, భగవంతం, మధునాపంతుల సత్యనారాయణమూర్తి, కిరణ్ మధునాపంతుల తదితరులు పాల్గొంటారు.

రచనలకు ఆహ్వానం

ఈ పేజీలో ప్రచురణార్థం రచయితల నుంచి సాహిత్య వ్యాసాలను, సాహిత్య విమర్శలను ఆహ్వానిస్తున్నాం. వ్యాసాలను కంపోజు చేసి పంపేవారు సాఫ్ట్ కాపీని, పిడిఎఫ్‌ని కలిపి పంపాలి. సమకాలీన రచనలపై విమర్శనాత్మక వ్యాసాలకు ప్రాధాన్యం ఉంటుంది. పుస్తకాలను, వ్యాసాలను కింది చిరునామాకు పంపాలి. అక్షరం, ప్రజాశక్తి కార్యాలయం, తాడేపల్లి, అరవిందా స్కూలు దగ్గర, గుంటూరు జిల్లా..
prajasavvadi@gmail.com

మాయలమారి

వాడిని చూస్తే నాకు భయమేస్తుంది
శవాల గుట్టల మీదుగా సింహాసనం ఎక్కిన
వాడిని చూస్తే నాకు నిజంగానే చాలా భయమేస్తుంది
వాడు
నీ కళ్ళల్లోకి సూటిగా చూస్తూ
ఏ మాత్రం తడబడకుండా
వెయ్యి అబద్ధాలు ఆడతాడు
నీ తల మీద నిలబడి
నీ సేవకుణ్ణి అంటాడు
ఇల్లు గుల్ల చేస్తూ
నీ ఇంటికి కాపలా ఉన్నానంటాడు
చేతికీ నోటికీ సంకెళ్ళు తగిలించి
ఎంత స్వేచ్ఛగా ఉన్నావో చూడు అంటాడు
నీ కొంపకు నిప్పెట్టి
చలిమంట వేశాను అంటాడు
నాకు భయమేస్తుంది
ఈ గోముఖ వ్యాఘ్రాన్ని చూస్తే
నాకు నిజంగానే చాలా భయమేస్తుంది.
నాకు జాలేస్తోంది
బంగారు లేడి ఉండదని తెలిసినా
మాయలేడి వెంట పడిన రాముడు
మళ్ళీ మారీచుడి మాయలో చిక్కి
బంగారు గుళ్ళో బందీ అయిపోతుంటే
నాకు జాలేస్తోంది
అయోధ్య రాముడిని చూస్తే
నాకు నిజంగానే చాలా జాలేస్తోంది
నాకు ఆశ్చర్యంగా ఉంది
మాయల ఫకీరు బాల నాగమ్మను బంధించినట్లు
ఈ జంగం దేవర భారతమాతను బంధిస్తుంటే
అందరూ శిలలై శక్తిహీనులై
ఏమీ చెయ్యలేని స్థితిలో
నిస్సహాయంగా నిలబడిపోవడం చూస్తుంటే
నాకు నిజంగానే చాలా ఆశ్చర్యంగా ఉంది
నాకు దిగులుగా ఉంది
కసాయి వాడి వెంట నడిచినట్లు
ముందూ వెనుకా, అటూ ఇటూ, ఎటూ చూడక
మంత్రించినట్లు వాడి అడుగులో అడుగు వేస్తూ
రామ నామం జపించే నోరునే తప్ప
వాడి చేతిలోని కత్తి నుంచి జారుతున్న
రక్తపు చుక్కలను చూడలేని ఈ దేశాన్ని చూస్తే
నాకు నిజంగానే చాలా దిగులుగా ఉంది!

అయినా,
ఈ భయాలు, దిగుళ్ళ అట్టడుగున
నాకు ఒక నమ్మకం కూడా ఉంది
ఈ చీకటి శాశ్వతం కాబోదనీ
సమాధిలోంచి లేచిన గతం
భవిష్యత్తుని ఎంతో కాలం శాసించలేదనీ
నాకు లోలోపల ఒక ధృఢమైన నమ్మకం కూడా ఉంది!

– తోలేటి జగన్మోహనరావు
(సోషల్ మీడియా నుంచి)

డెలివరీ బాయ్



ఆ యువకుడు
గోనె సంచి మోస్తూ
సిమెంటు అరణ్యంలో
ఇల్లిల్లూ తిరుగుతున్నాడు
ఆ బ్యాగు బరువు
ప్రపంచీకరణమంత !

చెమటలు కక్కుతూ
ఒక్కొక్క ప్యాకెట్‌ను స్టడీ చేస్తూ
కళ్ళ కింద గీతల్తో
కల్లోల ప్రపంచాన్ని
జల్లెడ పడుతున్నాడు

కంపెనీల పేర్లు ఏవైనా కానీ
ఆ వీధిలో ఇటు నుంచి ఆ చివర దాకా
బైక్ అతన్ని మోస్తుందా
లేక దాన్నే అతను మోస్తున్నాడా అన్నట్టు.

చిన్నప్పుడు
తండ్రి సైకిల్ మీదెక్కి
పీచు మిఠాయి కోసం
మారాము చేసిన రోజులు గుర్తుకొస్తున్నాయి.

తండ్రి కన్న కలల ఫలం
ఇవాళ వీధుల పాలయ్యింది
ఇది నిరుద్యోగ ఉద్యోగం
నిరాశ పడని వీరుడతడు.
'ఈ పనికి ఎంత వస్తుంది బాబూ' అని అడిగాను
'సూర్యుడితో పాటు లేస్తాను
చంద్రోదయం కూడా
నాకు వెన్నెల వేడుక కాదు
చిల్లర పైసలే కావొచ్చు
పీస్ కే ఇసాబ్ అయినా సరె
కాని చిల్లర పనిగా భావించను'

పని ఏదైనా కానీ
గ్లోబలైజేషన్
ఇవాళ వీధిలో సంచరిస్తుంది
దేశాన్ని శాసించగలిగిన యువతను
బానిసలుగా మార్చేసింది!

అతని వీపు అదృశ్యమయ్యే దాకా
చూస్తూనే వున్నాను
ఎందుకు వర్రీ
అమృతాంజనం బుక్ చేస్తానంటాడు మా అబ్బాయి
నా వర్రీ అంతా
అతని గురించే అని చెప్పాలనుంది!

– డా.ఎన్. గోపి

మీడియా సమావేశం ద్వారానే ఎన్నికల ప్రకటన

- ఫేక్ పోల్ షెడ్యూల్‌పై ఎన్నికల సంఘం వివరణ

న్యూఢిల్లీ : రాబోయే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించినదిగా చెప్పబడుతున్న ఫేక్ షెడ్యూల్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంపై ఎన్నికల సంఘం (ఇసి) స్పందించింది. ఇందులో నిజం లేదని వెల్లడించింది. ఎన్నికల షెడ్యూల్ మీడియా సమావేశం ద్వారా ప్రకటిస్తామని, టెక్స్ట్, వాట్సాప్ మెసేజ్ ద్వారా కాదని స్పష్టం చేసింది. లోక్‌సభకు ఏప్రిల్ 19న ఎన్నికలు జరుగనున్నాయంటూ ఓ ఫేక్ మెసేజ్ ప్రచారంలో రావటంతో పై విధంగా ఈసీ వివరణనిచ్చింది. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఒక ఫేక్ మెసేజ్ మార్చి 12న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని, నామినేషన్ల దాఖలుకు గడువు మార్చి 28 అనీ, పోలింగ్ తేదీ ఏప్రిల్ 19, ఫలితాలు మే 22న వెలువడతాయని వివరించింది. పోల్ బాడీకి చెందిన లెటర్‌హెడ్ కనిపించే ఈ నకిలీ సమాచారం వాట్సాప్ (గ్రూప్‌)లో హల్ చల్ చేసింది. దీంతో ఇది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సార్వత్రిక ఎన్నికలను ఒకే దశలో ఎలా నిర్వహిస్తారని పలు ప్రశ్నలు వెల్లువెత్తాయి. దీంతో ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని ఫేక్ మెసేజ్‌పై స్పందించాల్సి వచ్చింది.

కాంగ్రెస్ ఎమ్మెల్యే మృతి

బెంగళూరు : కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో విషాదం చోటుచేసుకుంది. కర్ణాటకలోని సురపుర నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్యే రాజా వెంకటప్ప నాయక్ (67) మరణించారు. ఆదివారం ఉదయం గుండెపోటుతో బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. తమ పార్టీ సహచరుడి మరణం పట్ల ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంతాపం తెలిపారు. నెల రోజుల క్రితమే రాజా వెంకటప్ప నాయక్ గిడ్డంగుల కార్పొరేషన్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. నాయక్ 1994, 1999, 2013లో ఎమ్మెల్యేగా గెలుపొందారు.

మన్ కీ బాత్‌కు తాత్కాలిక బ్రేక్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతినెలా చివరి ఆదివారం ఆల్ ఇండియా రేడియోలో చేస్తున్న 'మన్ కీ బాత్' కార్యక్రమానికి తాత్కాలిక బ్రేక్ పడింది. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మన్ కీ బాత్ కార్యక్రమం వచ్చే మూడు నెలలు ప్రసారం కాదని ఆదివారం మన్ కీ బాత్ 110వ ఎపిసోడ్‌లో ప్రధాని చెప్పారు.

సముద్ర గర్భంలో పూజలు

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ దేశంలో మతతత్వ భావాలను ప్రేరేపిస్తున్న మోడీ సర్కార్ తాజాగా మరో జిమ్మిక్కు చేసింది. ప్రధాని మోడీ ఆదివారం అరేబియా సముద్రంలో డైవింగ్ చేసి నీటి అడుగున పూజలు నిర్వహించడం, ఆ వెంటనే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) సామాజిక మాధ్యమాల్లో దానిని విస్తృతంగా ప్రచారంలో పెట్టడం జరిగిపోయింది. పిఐబి పోస్టు చేయడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేశారు. పూజల నిర్వహణ కోసం బెట్ ద్వారక దీవుల వద్ద మోడీ స్కూబా డైవింగ్ చేశారు. స్కూబా నిపుణులు ఆయనకు వెంట వెళ్లి సహకరించారు. 'సముద్ర గర్భాన ఉన్న ద్వారకలో పూజలు చేయడం ఓ దివ్యానుభవం ' అని సముద్రం నుంచి వెలుపలికి వచ్చిన తర్వాత మోడీ పేర్కొన్నారు.

ఆహారేతర వస్తువులపై పెరుగుతున్న వ్యయం

- కలవరపెడుతున్న అద్దెలు



న్యూఢిల్లీ : దేశంలో గత 20 సంవత్సరాల కాలంలో ఆహార వ్యయంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆహారంపై తక్కువ ఖర్చు చేయడమంటే మిగిలిన వస్తువుల కొనుగోలుపై ఎక్కువ ఖర్చు చేయడమే. నాణ్యమైన వినియోగ వస్తువుల నుండి బట్టలు, చెప్పుల కొనుగోలు వరకూ, వాహనాలలో పెట్రోల్ లేదా డీజిల్ పోయించేందుకు, చివరికి వినోదంపై కూడా ప్రజలు ఎక్కువ ఖర్చు చేస్తున్నారట. 1999-2000 నుండి 2022-23 వరకూ గ్రామీణ, పట్టణ కుటుంబాలలో ఆహారంపై వ్యయం తగ్గుతూ వచ్చింది. గ్రామాలలో మొత్తం వినియోగ వ్యయంలో ఆహారంపై పెట్టే ఖర్చు 50 శాతం కంటే తక్కువగా, పట్టణాలలో 40 శాతం కంటే తక్కువగా ఉండడం ఇదే మొదటిసారి అని తాజాగా విడుదలైన కుటుంబ వినియోగ వ్యయ సర్వే తెలిపింది.

1999-2000లో గ్రామీణ ప్రాంతాలలో వినియోగ వ్యయంలో ఆహార వాటా అత్యధికంగా 59.4 శాతం ఉంది. నూతన సహస్రాబ్దిలోని తొలి దశాబ్దంలో అది 50 శాతంగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరంలో 46.38 శాతంగా రికార్డయింది. పట్టణ ప్రాంతాలలో సగటు నెలసరి తలసరి వినియోగ వ్యయం (ఎంపీసీఈ)లో ఆహార వాటా 48.06 శాతం (1999-2000) నుండి 39.17 శాతం (2022-23)కి తగ్గింది.

వరి, గోధుమలు వంటి ఆహార ధాన్యాలపై కాకుండా పౌష్టికాహారం కోసం భారతీయులు ఏ మేరకు ఖర్చు చేస్తున్నారో కూడా సర్వే పరిశీలించింది. 1999-2000లో గ్రామీణ కుటుంబాల మొత్తం వినియోగ వ్యయంలో ఆహారధాన్యాలపై పెట్టిన ఖర్చు 22 శాతంగా ఉంది. ఇప్పుడది దారుణంగా 4.91శాతానికి పడిపోయింది. పట్టణ ప్రాంతాలలో ఈ ఖర్చు 12 శాతం నుండి 3.64 శాతానికి తగ్గిపోయింది. ఆసక్తికరమైన విషయమేమంటే గత రెండు దశాబ్దాలలో పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలో గుడ్లు, చేపలు, మాంసం, పండ్లు, కూరగాయలపై ఖర్చు పెరుగుతోంది. అయితే ఇక్కడ ఆందోళన కలిగించే విషయం కూడా ఒకటుంది. పట్టణ ప్రాంతాలలోని కుటుంబాలు తమ ఆదాయంలో 2.43 శాతం పాన్, పొగాకు, మత్తు పదార్థాలపై ఖర్చు చేస్తు న్నాయి. వినోదంపై 1.58 శాతం దాకా ఖర్చు చేస్తున్నాయి.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అద్దెలపై పెట్టే ఖర్చు కూడా ప్రజలకు భారంగా మారుతోంది. గ్రామీణ ప్రజలు తమ ఆదాయంలో 0.78 శాతం, పట్టణ ప్రజలు 6.56 శాతం అద్దె రూపేణా చెల్లించాల్సి వస్తోంది.

13వ రోజు కొనసాగిన రైతుల ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతుల పండించిన అన్ని పంటలకూ సి2ప్లస్50 శాతంతో కూడిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) చట్టం చేయాలని, రైతు రుణమాఫీ చేయాలని, రైతులకు బీమా, పెన్షన్ సదుపాయం కల్పించాలని, విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు చేస్తున్న ఆందోళన 13వ రోజుకు చేరింది. ఆదివారం హర్యానా-పంజాబ్ సరిహద్దులు శంభు, ఖానౌరీ ప్రాంతాల్లో చేస్తున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో రైతులు, వివిధ తరగతుల ప్రజలు చేరారు. అందులోనూ మహిళలు ఎక్కువ మంది ఆందోళనలో భాగమయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించిన ఐదో రౌండ్ చర్చలకు తేదీ ఖరారు కాలేదు. దీంతో రైతులు తమ ఆందోళనలు కొనసాగిస్తున్నారు. పోలీసుల కాల్పుల్లో యువ రైతు మరణం నేపథ్యంలో 29 వరకు సరిహద్దుల్లోనే రైతులు తమ ఆందోళన కొనసాగించాలని రైతు సంఘాలు నిర్ణయించాయి. మరోవైపు కాల్పులు జరిపిన పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో ఆ యువ రైతుకు పోస్టుమార్టానికి రైతు సంఘాలు, కుటుంబ సభ్యులు అనుమతించలేదు. అలాగే హర్యానాలోని ఏడు జిల్లాల్లో ఇంటర్నెట్, బల్క్ మెసేజ్‌లు, వాయిస్ కాల్స్‌ను పునరుద్ధరించారు. ఢిల్లీ-హర్యానా సరిహద్దులు సింఘూ, టిక్రీల వద్ద పోలీసులు బారికేడ్లు పాక్షికంగా తొలగించారు. రాకపోకలకు అనుమతించారు.

న్యూయార్క్‌లో భారత జర్నలిస్టు మృతి

న్యూయార్క్ : అమెరికాలో జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో భారత్‌కు చెందిన జర్నలిస్టు ఫాజిల్ ఖాన్ (27) అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. సెయింట్ నికోలస్ ప్లేస్ అపార్ట్‌మెంట్ భవనంలో ఈ ఘటన జరిగింది. న్యూయార్క్‌లోని హార్లెమ్‌లో లిథియం అయాన్ బ్యాటరీ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో అతను మరణించారు. మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు భారత రాయబార కార్యాలయం యత్నిస్తోంది. ఆయన కుటుంబం, స్నేహితులతో టచ్‌లో ఉంటున్నామని తెలిపింది.ఫాజిల్ ..కొలంబియా జర్నలిజం స్కూల్ పూర్వ విద్యార్థి. ది హెచింగర్ రిపోర్ట్‌లో డేటా జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. 2018లో బిజినెస్ స్టాండర్డ్‌లో కాపీ ఎడిటర్‌గా తన వృత్తిని ప్రారంభించారు. కొలంబియా విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ డిగ్రీ కోసం 2020 న్యూయార్క్ వెళ్లడానికి ముందు ఢిల్లీలోని సిఎన్ఎన్-న్యూస్‌లో 18లో కరస్పాండెంట్‌గా పనిచేశారు. గొప్ప సహోద్యోగి, అద్భుతమైన వ్యక్తికి సంతాపం తెలుపుతున్నట్లు దిహెచింగర్ పేర్కొంది. వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించింది.

ఇజ్రాయెల్ సమస్యపై భారత్ మౌనం

- పాలస్తీనా సంఘీభావ సదస్సులో సుభాషిణి అలీ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ భారతదేశాన్ని "ఇజ్రాయెల్ , పాశ్చాత్య సామ్రాజ్యవాదానికి స్థావరం"గా మార్చారని ఆదివారం నాడిక్కడ జరిగిన పాలస్తీనా సంఘీభావ సదస్సులో సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణి అలీ విమర్శించారు.

'అంతర్జాతీయ న్యాయస్థానం- గాజాలో న్యాయం' అనే అంశంపై ఇక్కడి 'కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా' హాలులో ఏర్పాటు చేసిన సదస్సులో సుభాషిణి అలీ మాట్లాడుతూ, పాలస్తీనాపై యూదు దురహంకార ఇజ్రాయిల్ దురాక్రమణను వ్యతిరేకించకుండా హమాస్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో అమెరికా మాదిరిగానే భారత్ కూడా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. "గాజా , వెస్ట్ బ్యాంక్‌లో మారణహోమం" సృష్టిస్తున్న ఇజ్రాయిల్‌కు అదానీ-నిర్మిత డ్రోన్‌లను, ఆయుధాలను భారత్ పంపుతూ దీనిని కూడా గర్వకారణంగా చెప్పుకోవడం మోడీ ప్రభుత్వ దివాళాకోరుతనాన్ని తెలియజేస్తోందన్నారు.

సైన్స్ మ్యూజియంలోని గ్యాలరీని ఈ నెత్తుటి మరకలు కలిగిన అదానీ గ్రూప్‌నకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ లండన్‌లో మహిళలు, పిల్లలు నిరసన తెలిపారని సిపిఐ (ఎంఎల్) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య పేర్కొన్నారు. ఇజ్రాయిల్ అనుసరిస్తున్న ' జాతీయవాదం, అణచివేత ,నిఘా' నమూనానే మోడీ ప్రభుత్వం కూడా అవలంబించిందని ఆయన విమర్శించారు. కాశ్మీర్‌లోను, భారతదేశంలోని రైతులకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ తయారు చేసిన స్పైవేర్, డ్రోన్‌లను మోడీ ప్రభుత్వం నిర్లజ్జగా ఉపయోగిస్తున్నదని ఆయన విమర్శించారు. ఇజ్రాయిల్ అనుసరిస్తున్న వర్ణవివక్షపై దక్షిణాఫ్రికా ఆ దేశాన్నిఅంతర్జాతీయ న్యాయస్థానానికి లాగగా, 200 సంవత్సరాల వలసవాదం, సామ్రాజ్యవాదానికి గురైన భారతదేశం మాత్రం ఇజ్రాయెల్ దుర్మార్గాలను మౌనంగా వెనకేసుకొస్తోందని అన్నారు.

సిపిఐ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ తన సంక్షిప్త ప్రసంగంలో, బిజెపి ప్రభుత్వం "పాశ్చాత్య సామ్రాజ్యవాదానికి లొంగిపోవడం" తనకు ఏమాత్రం ఆశ్చర్యం కలిగించలేదని అన్నారు. స్వాతంత్ర్య పోరాట సమ యంలో ఆరెస్సెస్ సిద్ధాంతకర్త గురు గోల్వాల్కర్ భారతదేశానికి శత్రువులు బ్రిటిష్‌వారు కాదని, క్రైస్తవులు, ముస్లింలు, కమ్యూనిస్టులేనని చెప్పడాన్ని బట్టే ఆరెస్సెస్ ఎవరికి ఊడిగం చేస్తుందో అర్థమవుతోందన్నారు. భారతదేశాన్ని ఫాసిస్టు మత రాజ్యంగా మార్చే ఆర్ఎస్ఎస్ ఎజెండాను మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు.

పాలస్తీనాకు భారత ప్రజలు అండగా నిలుస్తారని సదస్సు పేర్కొంది. అమెరికాతో సహా పశ్చిమ దేశాలకు అండగా నిలవడంలో భారత ప్రభుత్వం విఫలమైందని, ఇజ్రాయెల్‌ను ఖండించడానికి, భారత్ ఫాసిస్ట్ శక్తుల కుట్రలకు బలికాకుండా చూసేందుకు భారతీయులంతా ఏకం కావాలని సదస్సు పిలుపునిచ్చింది.

ఫ్రాన్స్‌లో రైతుల ఆందోళన ఉద్ధృతం

- వ్యవసాయోత్పత్తుల ప్రదర్శన వద్ద నిరసనలు

పారిస్: పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల ఆదాయం పెరిగేలా చూడాలని, వ్యవసాయ ప్రతికూల పర్యావరణ చట్టాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఫ్రెంచ్ రైతులు గత కొన్ని రోజులుగా చేస్తున్న ఆందోళన అంతకంతకూ తీవ్రతరమవుతోంది. రైతుల డిమాండ్లను పరిష్కరించకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు వ్యవసాయ ప్రదర్శనను ప్రభుత్వం అట్టహాసంగా పారిస్‌లో ఏర్పాటుచేసింది. రైతులు ఈ ఎగ్జిబిషన్‌ను కూడా ఆందోళన కేంద్రంగా మార్చారు. ఎగ్జిబిషన్‌ను సందర్శించాల్సిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమానియెల్ మాక్రాన్ నిరసనలకు భయపడి తన పర్యటనను రద్దు చేసుకున్నారు. రెండు రోజుల క్రితం సెంట్రల్ పారిస్‌లో రైతులు భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఫ్రాన్స్‌లోకి ఇయు వ్యవసాయోత్పత్తులను డంప్ చేయడాన్ని ఆపాలని ఫ్రెంచ్ రైతులు నినదించారు.

ఐఎన్‌ఎల్‌డి అధినేత నఫే సింగ్ దారుణ హత్య

– హర్యానాలో పట్టపగలే బరితెగించిన దుండగులు

న్యూఢిల్లీ : హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాష్ చౌతాలా స్థాపించిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్‌డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, బహదూర్‌గఢ్ మాజీ ఎమ్మెల్యే నఫే సింగ్ రాఠీ దారుణ హత్యకు గురయ్యారు. బిజెపి పాలిత హర్యానాలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. సార్వత్రిక ఎన్నికల వేళ అక్కడ హింసకు హద్దే లేకుండా పోతోంది. పట్టపగలే దారుణాలు చోటుచేసుకుంటున్నాయి. నఫే హత్య అందుకు తాజా ఉదాహరణ. ఝజ్జర్ జిల్లాలో ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై గుర్తు తెలియని దుండగులు కారులో వెంబడించి కాల్పులు జరిపి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో నఫే సింగ్‌తో పాటు మరో పార్టీ కార్యకర్త కూడా చనిపోయారు. ఇద్దరు వ్యక్తిగత గన్‌మెన్‌లు గాయపడ్డారు. కారులో వచ్చిన గుర్తుతెలియని దుండగులు నఫే సింగ్ కారుపై బుల్లెట్ల వర్షం కురిపించారని, దాంతో కారులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. వీరిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ నఫే సింగ్ మరణించినట్లు పేర్కొన్నారు. ఈ దాడి పక్కా ప్రణాళికతో జరిగినట్లు తెలుస్తోందన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

ఐఎన్‌ఎల్‌డి అధినేత నఫే సింగ్ దారుణ హత్య

న్యూఢిల్లీ : హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాష్ చౌతాలా స్థాపించిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్‌డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, బహదూర్‌గఢ్ మాజీ ఎమ్మెల్యే నఫే సింగ్ రాఠీ దారుణ హత్యకు గురయ్యారు. బిజెపి పాలిత హర్యానాలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. సార్వత్రిక ఎన్నికల వేళ అక్కడ హింసకు హద్దే లేకుండా పోతోంది. పట్టపగలే దారుణాలు చోటుచేసుకుంటున్నాయి. నఫే హత్య అందుకు తాజా ఉదాహరణ. ఝజ్జర్ జిల్లాలో ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై గుర్తు తెలియని దుండగులు కారులో వెంబడించి కాల్పులు జరిపి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో నఫే సింగ్‌తో పాటు మరో పార్టీ కార్యకర్త కూడా చనిపోయారు. ఇద్దరు వ్యక్తిగత గన్‌మెన్‌లు గాయపడ్డారు. కారులో వచ్చిన గుర్తుతెలియని దుండగులు నఫే సింగ్ కారుపై బుల్లెట్ల వర్షం కురిపించారని, దాంతో కారులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. వీరిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ నఫే సింగ్ మరణించినట్లు పేర్కొన్నారు. ఈ దాడి పక్కా ప్రణాళికతో జరిగినట్లు తెలుస్తోందన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

RP/190/2020 in OA/905/2017

(1) **కెనరా బ్యాంక్, చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు జిల్లా** వర్సెస్ **మెసర్స్ సాయి కాటన్ ట్రేడర్స్ & ఇతరులు** మధ్యనున్న **ఒ.ఎ. నెం.905/2017 నకు** సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **18.07.2022 తేదిన** జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ. 2,27,14,899/- లలో రూ. 49,85,897 తీసివేయగా మొత్తముతో** వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.190/2020** నందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s **సాయి కాటన్ ట్రేడర్స్**, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ పి. సుబ్బారావు, డి.నెం. 19-10-4, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా.
(CD-2) **శ్రీ పి. సుబ్బారావు, తండ్రి: పి. ఆంజనేయులు**, డి.నెం. 19-10-4, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా
(CD-3) **శ్రీమతి పురిమెట్ల సుజాత, భర్త: పి. సుబ్బారావు**, మారుతీనగర్, మెయిన్ రోడ్డు, గుంటూరు జిల్లా
(CD-4) **శ్రీ పురిమెట్ల హైమా రావు, తండ్రి: ఆంజనేయులు**, జొన్నతల్లి గ్రామం, మార్టూరు మండలం, ప్రకాశం జిల్లా
(CD-5) **శ్రీ పి. లక్ష్మీ రమేష్, తండ్రి: ఆంజనేయులు**, డి.నెం. 5-52-35, 6/15 లైన్, బ్రాడీపేట, గుంటూరు జిల్లా
(CD-6) **శ్రీమతి పి. హేమలత**, డి.నెం. 5-52-35, 6/15 లైన్, బ్రాడీపేట, గుంటూరు జిల్లా.

(3) **తేది 12.09.2023 నాటికి బకాయి రూ. 5,15,62,179.20/-** (తేది 12.09.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 27.03.2024, సా॥ 4 గం.ల వరకు   వేలం తేది: 30.03.2024

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-బి	211 చ॥గ॥ ఖాళీ భూమి. కో-ఆర్డినేట్స్ 16.281284, 80.364325	రూ. 14,30,100	రూ. 1,43,010/-	రూ. 10,000/-	ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు
షెడ్యూల్-హెచ్	200 చ॥గ॥ ఖాళీ భూమి. కో-ఆర్డినేట్స్ 16.246341, 80.316152	రూ. 4,50,000	రూ. 45,000/-	రూ. 10,000/-	ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **28.03.2024 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695),** ఇ-మెయిల్ ఐడి:**armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్-బి: (డిఫెండెంట్ నెం.2కు చెందిన రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.3862/2015): గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, అంకిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ మరియు గ్రామం, డి.నెం. 1104 నందు 211 చ॥గ॥ భూమి. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 69, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 71, ఉత్తరం: సుబ్బయ్య బిల్డింగ్.

షెడ్యూల్-హెచ్: (డిఫెండెంట్ నెం. 4 & 5కు చెందిన రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.1922/2006): గుంటూరు జిల్లా, ఎస్‌ఆర్‌ఒ గుంటూరు, గుంటూరు మున్సిపల్ ఏరియా, ఈదులపాలెం గ్రామం, డి.నెం. 11 నందు 200 చ॥గ॥ భూమి. హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ట్రిపులర్ స్కూల్ సరిహద్దు గోడ, పడమర: ప్లాట్ నెం 89 & మరియు ప్లాట్ నెం. 90, ఉత్తరం: కంభంపాటి శ్రీవల్లీ ప్లాట్.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.14-02-2024 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

R.P. No.402 of 2019 in OA No. 473 of 2017

(1) **కెనరా బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, గుంటూరు** వర్సెస్ M/s. **శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ & ఇతరులు** మధ్యనున్న **ఒ.ఎ. నెం.473/2017 నకు** సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **17.03.2020 తేదిన** జారీచేయబడినది & దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.4,41,94,746/- (అక్షరాల నాలుగు కోట్ల నలభై ఒక్క లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల నలభై ఆరు రూపాయలు)** తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.402/2019** నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s **శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: పొనగంటి శ్రీనివాసరావు,** డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.
(CD-2) **శ్రీ పొన్నగంటి శ్రీనివాసరావు, తండ్రి: పి. గోవింద రాజులు,** డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.
(CD-3) **శ్రీ పొన్నగంటి సామ్రాజ్యం, భర్త: పి. శ్రీనివాసరావు,** డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.

(3) **తేది 04.04.2023 నాటికి బకాయి రూ. 12,47,29,414/-** (తేది 04.04.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 27.03.2024 సా॥ 4 గం.ల వరకు   వేలం తేది: 30.03.2024

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-సి	వ్యవసాయ భూమి ఎ. 2.23 సెంట్లు	రూ.72,90,000/-	రూ.7,29,000/-	రూ. 1,00,000	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు
షెడ్యూల్-జె	ఎ. 0.68 సెంట్లు	రూ.21,87,000/-	రూ.2,18,700/-	రూ. 25,000/-	
షెడ్యూల్-కె	ఎ. 0.34 సెంట్లు	రూ.10,93,500/-	రూ.1,09,350/-	రూ. 25,000/-	

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **28.03.2024 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695),** ఇ-మెయిల్ ఐడి:**armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్ "సి": (నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం. 5353, తేది.29.06.2011): గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, తురకపాలెం గ్రామపంచాయితీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 674 (ఎ. 0.90 సెంట్లు విస్తీర్ణం) మరియు నల్లపాడు డి.నెం. 682/B (ఎ. 1.33 సెంట్లు విస్తీర్ణం) కలిపి **మొత్తం ఎ. 2.23 సెంట్లు వ్యవసాయ భూమి**. డి.నెం. 674 (ఎ. 0.90 సెంట్లు విస్తీర్ణం) యొక్క హద్దులు: తూర్పు : డొంక, దక్షిణం: డి.రామబ్రహ్మం గారి భూమి, పడమర: బవిరెడ్డి హనుమంతరావు భూమి, ఉత్తరం: ఆయులం రమణయ్యకు చెందిన భూమి. డి.నెం. 682/B (ఎ. 1.33 సెంట్లు విస్తీర్ణం) హద్దులు. తూర్పు: దబ్బూరి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, దక్షిణం: ఆయులం బుచ్చయ్యకు చెందిన భూమి, పశ్చిమం: పొన్నగంటి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, ఉత్తరం: చెరువు సరిహద్దు. **Location Coordinates: 16.319532, 80.37459.**

షెడ్యూల్ "జె": (నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం. 11565, తేది.15.12.2011): గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, తురకపాలెం గ్రామపంచాయితీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 700 నందు **ఎ. 0.68 సెంట్లు విస్తీర్ణం భూమి. హద్దులు:** తూర్పు: పొన్నగంటి సాంబ్రాజ్యం యొక్క భూమి, దక్షిణం: పొన్నగంటి చిన పుల్లయ్య తదితరుల భూమి, పశ్చిమం: పొన్నగంటి వెంకటేశ్వర్లు భూమి, ఉత్తరం: మిగతా మన భూమి. **Location Coordinates: 16.319532, 80.37459.**

షెడ్యూల్ "కె": (నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం. 5622, తేది.08.08.2011): గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్‌ఆర్‌ఒ, తురకపాలెం గ్రామపంచాయితీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 699 నందు **ఎ. 0.34 సెంట్లు విస్తీర్ణం భూమి హద్దులు:** తూర్పు: దబ్బూరి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, దక్షిణం: పొన్నగంటి కృష్ణారావు చెందిన భూమి, పశ్చిమం: ఆయులం ఈశ్వరమ్మ యొక్క భూమి, ఉత్తరం: చెరువు సరిహద్దు. **Location Coordinates: 16.319532, 80.37459.**

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.14-02-2024 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

RP/380/2019 in OA/627/2017

(1) **కెనరా బ్యాంక్, చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు జిల్లా** వర్సెస్ **మెసర్స్ గోకిరాణి కాటన్ ట్రేడర్స్ మరియు ఇతరులు** మధ్యనున్న **ఒ.ఎ. నెం.627/2017 నకు** సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **11.03.2020 తేదిన** జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.2,41,32,507.50/- (అక్షరాల రెండు కోట్ల నలభై ఒక్క లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల ఏడు రూపాయల యాభై పైసలు)** తో వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.380/2019** నందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s. **గోకిరాణి కాటన్ ట్రేడర్స్,** డి.నెం. 8-215-9/2, అనంతవరపాడు రోడ్డు, గుంటూరు.
(CD-2) **శ్రీ వణుకూరి నాగిరెడ్డి,** డి.నెం. 8-215-9/2, అనంతవరపాడు రోడ్డు, గుంటూరు.

(3) **తేది 20.09.2023 నాటికి బకాయి రూ. 5,20,36,035.49/-** (తేది 20.09.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 27.03.2024, సా॥ 4 గం.ల వరకు   వేలం తేది: 30.03.2024

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
ఐటమ్ నెం-1 & 2	519.5 చ॥గ॥ లోని ఒక అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్	రూ. 13,39,000/-	రూ. 1,33,900/-	రూ. 10,000/-	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **28.03.2024 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695),** ఇ-మెయిల్ ఐడి:**armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా ఎస్‌ఆర్‌ఒ రిజిస్ట్రేషన్, కొత్తమల్లాయపాలెం గ్రామ పంచాయితీ, ప్రత్తిపాడు మండలం, పొలడుగు గ్రామం, ఎస్.నెం 321 లోని వి. నాగిరెడ్డి పేరునగల మొత్తం **35 1/2 చ॥గ॥ విస్తీర్ణం** గల స్థలం మరియు అందులో నిర్మించిన లేదా నిర్మించునున్న బిల్డింగ్స్. హద్దులు: తూర్పు: వణుకూరి సాంబిరెడ్డి, దక్షిణం: వి. నాగిరెడ్డి, పడమర: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: వజ్రాల చెంచురెడ్డి. ఈ హద్దులలో 35 1/2 చ॥గ॥ విస్తీర్ణం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా ఎస్‌ఆర్‌ఒ రిజిస్ట్రేషన్, కొత్తమల్లాయపాలెం గ్రామ పంచాయితీ రిజిష్టర్డు, ప్రత్తిపాడు మండలం, పొలడుగు గ్రామం, ఎస్.నెం 321 లోని వి. నాగిరెడ్డి పేరునగల మొత్తం **484 చ॥గ॥ విస్తీర్ణం** గల స్థలం మరియు అందులో నిర్మించిన లేదా నిర్మించునున్న బిల్డింగ్స్. హద్దులు: తూర్పు: వణుకూరి సాంబిరెడ్డి, దక్షిణం: తాడిపర్తి కోటమ్మ స్థలం, పడమర: 3 గ॥ జాయింట్ గల్లీ బజారు, ఉత్తరం: వణుకూరి వెంకటా రెడ్డి స్థలం. ఈ హద్దులలో 484 చ॥గ॥ విస్తీర్ణం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు.

Property location co-ordinates: 16.167692, 80.379233

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.14-02-2024 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II

మీ కోసం

వడిలిపోయిన టమాటాలను రాత్రంతా ఉప్పనీటిలో ఉంచితే తాజాగా మారతాయి.

జీవన సౌరభం

దృఢ సంకల్పం, తరగని ఆత్మవిశ్వాసం, బలమైన కోరిక ఉన్న చోట విజయం తప్పక వచ్చి తీరుతుంది.

సాయం

శంకరంపేట అనే ఊరు అడవికి దగ్గరగా ఉంది. ఊరి చివర ఓ గుడిసెలో మమత, నరేష్ కుటుంబం ఉంది. వారికి మణిదీప్ అనే కుమారుడు ఉన్నాడు. చదువులో ఎప్పుడూ చురుకుగా ఉండే కొడుకును చూసి మమత ఎంతో సంతోషించేది. ఒకరోజు వారంతా కలిసి పక్కనే గుట్ట మీద జాతరకు వెళ్లారు.

సాయంత్రం వరకు అక్కడే ఉన్న మణిదీప్ ఇంటికి తిరిగి వస్తూ కొన్ని బొమ్మలు కొనుక్కున్నాడు. దారిలో ఒక చెట్టు కింద ఓ కుటుంబం వాళ్లకి కనిపించింది. డేరాలు కట్టుకుని వాళ్లు నివసిస్తున్నారు. డేరా ముందర ఓ చిన్న పిల్లవాడు గుక్కపట్టి ఏడుస్తున్నాడు. మణిదీప్ ఆ బాలుడి దగ్గరికి వెళ్లి 'ఎందుకు ఏడుస్తున్నావు? అని అడిగాడు. ఆ పిల్లవాడు వెక్కివెక్కి ఏడుస్తున్నాడు. సమాధానం చెప్పలేదు. మణిదీప్ పదేపదే అడిగేసరికి 'అమ్మ నాకు బొమ్మలు కొనివ్వలేదు. డబ్బుల్లేవని చెప్పింది' అని వచ్చీరాని మాటలతో చెప్పాడు.

అది విన్న మణిదీప్ వెంటనే మమత దగ్గర ఉన్న సంచిలో నుంచి ఓ కారు బొమ్మ తీసి ఆ పిల్లవాడికి ఇచ్చాడు. అది తీసుకుని వాడు ఏడుపు మానేసి గెంతులు వేశాడు. మణిదీప్ కూడా వాడితో కలిసి గెంతులు వేశాడు. ఇంత చిన్న వయసులో తోటి వాడి బాధను అర్థం చేసుకున్న తమ కొడుకు మణిదీప్‌ని చూసి మమత దంపతులకు సంతోషంతో కళ్లల్లో నీళ్లు వచ్చాయి.

నీతి : చిన్న సాయంతో కొండంత ఆనందాన్ని ఇవ్వొచ్చు.

- అదీబా,6వ తరగతి, జెడ్‌పిహెచ్‌ఎస్, హవేలీ ఘనపూర్, మెదక్ జిల్లా, 98495 05014.

లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ రెండు బాక్సులు ఇచ్చాం. ఖాళీ గడుల్లో సరైన అంకెలు వేసి కూడిక, తీసివేతల ద్వారా సమాధానాలు రాబట్టండి.

6	+		=	14
+		+		+
	+	9	=	16
=		=		=
13	+		=	

20	-	12	=	
+		+		+
25	-		=	13
=		=		=
	-		=	

నేను గీసిన బొమ్మ

ఘంటసాల జ్ఞాన ప్రదీప్తి, 5వ తరగతి, ఎంపిపిఎస్ చటాకాయ, కైకలూరు మండలం ఏలూరు జిల్లా, 97053 57170.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

విశాల ప్రాంగణంలో వినూత్న కళా ప్రదర్శన

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణం ఇప్పుడు వర్ణశోభితంగా కనిపిస్తోంది. అనేక చిత్ర సౌందర్య సముదాయంతో కనువిందు చేస్తోంది. కళాశాల ప్రాకారాలపై, వివిధ భవనాల వద్ద, సేద తీరు బల్లలపై సైతం అద్భుత కళా చిత్రాలు దర్శనమిస్తున్నాయి. ఇది చిత్రకళా విద్యార్థులు సృష్టించిన కళావిన్యాసం! ఆరుబయట బొమ్మలను గీయటమే పరీక్షగా మార్చిన అధ్యాపకుల సరికొత్త ప్రయోగం!

గుంటూరుకు సమీపంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం... పచ్చని చెట్ల నడుమ, ప్రకృతి రమణీయతతో కనిపిస్తుంది. ఇప్పుడు ఫైన్ ఆర్ట్స్ విద్యార్థుల కళానైపుణ్యంతో మరింత శోభాయమానంగా తయారైంది. ఆ చెట్ల బెరడులపై కూడా అందమైన చిత్రాలను విద్యార్థులు కళాత్మకంగా గీశారు.

పూర్వం గురుకులాల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ఆఖర్లో బహిరంగంగా ప్రజల ముందు, అధ్యాపకుల ముందు ప్రదర్శించి చూపేవారట. అదే విధంగా నేడూ ప్రదర్శితం అయ్యేలా నాగార్జున విశ్వవిద్యాలయ ఆచార్యులు ఒక మంచి ఆలోచన చేశారు. విశ్వ విద్యాలయంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగ విద్యార్థులకు మిడ్ ప్రాక్టికల్ పరీక్షలకు మొత్తం ప్రాంగణాన్ని వేదికగా మార్చారు. విశ్వవిద్యాలయం ఆరుబయట, రూసా భవనాల వద్ద, దూర విద్యా కేంద్రం భవనం వద్ద, ఏపుగా పెరిగిన చెట్లు, కూర్చునే బల్లలు, భవనాలపై, విశ్వవిద్యాలయ గోడలపై వారి చిత్రకళను కళాత్మక రీతిలో సజనాత్మకంగా ప్రదర్శించమని సూచించారు. సహజంగా తరగతి గదుల్లో, ఆర్ట్ స్టూడియోలో పేపర్, కాన్వాస్‌లను జవాబు పత్రాలుగా ఉపయోగిస్తారు. కానీ, ఇక్కడ సిమెంటు బల్లలను, పెద్ద పెద్ద చెట్ల కాండం బెరడులనే జవాబు పత్రాలుగా ఉపయోగించు కోమన్నారు. దాంతో, విద్యార్థులు ఉత్సాహంగా కదిలారు.

తమ సృజనను అన్వయించి, అద్భుత చిత్రాలు గీయటం మొదలు పెట్టారు. తాము దర్శించిన ప్రాకృతిక దృశ్యాలకు ఊహాశక్తిని జోడించి అందమైన చిత్రాలుగా మలుస్తున్నారు. 'ఒకే కళా విధానానికి' కట్టుబడకుండా వివిధ కళా విధానాలలో కళాకృతులను, చిత్రా లను తీర్చిదిద్దుతున్నారు. చెట్ల తొర్రలలో పక్షులు, అడవి జంతు వుల నుంచి ఆహ్లాద కరమైన ప్రకృతి సోయగాల వరకు అన్నింటినీ

పెయింటింగ్ వేస్తున్న ఫైనలియర్ విద్యార్థులు

ఆవిష్కరిస్తున్నారు.

చిత్రకారుడు తన చిత్రాల్ని వస్తుగతంగా బాహ్య గత ప్రతిబింబాలుగా మలుస్తాడు. వీటిలో ఆత్మ గతం, జీవితానికి సంబంధించిన భావాలకు రూపాన్ని ఇవ్వడాన్ని చూడొచ్చు. అంటే ప్రాకృతిక దృశ్యాల్లో జీవితాన్ని చూసుకోవడమన్నమాట! కొండలు, సెలయేర్లు, చెట్ల వంటి వీరు గీసిన చిత్రాలు 'ఎక్స్ప్రెషనిజం' కళా విధానం కిందకు వస్తాయి.

సహజమైన మానవ ప్రకృతి, అసంబద్ధమైన స్వాప్నిక జగత్తులో మనిషి మేధస్సులో అవ్యక్తంగా వచ్చే వింత భావాలకు అద్దం పట్టే 'సర్రియలిజం' కళా విధానంలోనూ కొన్ని చిత్రాలు వీరి కుంచెలోంచి మంచి ఆకృతి దాల్చి వస్తున్నాయి. ప్రధాన రంగులైన ఎరుపు, పసుపు, నీలంల శాస్త్రీయమైన కూర్పు వల్ల వర్ణ స్వచ్ఛతను చిత్రాల్లో ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యమైన 'పోయింటలిజం' కళా విధానానికి చెందిన చిత్రాలను కూడా గీస్తున్నారు. పోల్చుకోదగిన ఒకే రూపం గానీ, ఆలోచనలకు, భావాలకు అందని రంగులు, రేఖలు వాటి కూర్పు వల్లనే సాధ్యమయ్యే 'ఆబ్‌స్ట్రాక్ ఆర్ట్' చిత్రకళా విధానంలో కూడా కొన్ని చిత్రాలు దర్శనమిస్తున్నాయి.

విద్యార్థులు గీచిన చిత్రాలతో విశ్వవిద్యాలయం సరికొత్త కళను సంతరించుకుంది. ప్రతి చిత్రం రస రమ్యంగా కనబడుతోంది. ఆధునిక చిత్రకారులుగా ఈ 'యువ'త ప్రయాణం ఆనందదాయకం కావాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్ స్వరూపరాణి ఆకాంక్షించారు. ఈ వినూత్న ఆలోచన చేసిన అధ్యాపకులు జాన్ రత్నబాబుని విశ్వవిద్యాలయ అభినందిస్తున్నారు. నాగార్జున విశ్వ విద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు మరెన్నో అద్భుత ఆవిష్కరణలు చేయాలని ఆశిద్దాం.

- త్రివిక్రమ్ సుఖవాసి

శరీరానికి చలువ చేసే తాటి ముంజలు

వేసవి ఆరంభం నుంచే మనకు లభించే తాటిముంజలు ఎండల నుంచి కాస్త ఊరటకు కలిగిస్తాయి. శరీరానికి ఎంతో చలువ చేస్తాయి. వీటిలో ఉండే పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

వేసవిలో ఎంత నీరు తాగినా అది చెమట రూపంలో బయటకు వెళ్లిపోయి డీ హైడ్రేట్ అయిపోవటం సర్వ సాధారణం. ముంజల్లో నీటిశాతం అధికంగా ఉంటుంది. శరీరానికి కావాల్సిన ఖనిజాలు, చక్కెరలు కూడా ఉంటాయి.

తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ, బి, సి విటమిన్లు; ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియం ఖనిజ లవణాలూ పుష్కలంగా ఉంటాయి. ఇవి కాలేయ సంబంధ సమస్యల్ని కూడా తగ్గిస్తాయి. కొంతమంది గర్భిణీలకు మొదట్లో ఏది తిన్నా జీర్ణం అవ్వదు. అలాంటి వారు ముంజల్ని తింటే కాస్త ఉపశమనం వస్తుంది. మలబద్ధకం, ఎసిడిటీ లాంటి సమస్యల్ని కూడా తాటిముంజలు దూరం చేస్తాయి.

ఇంకా తాటి ముంజలు వివిధ రకాల ట్యూమర్లు, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఫైటో కెమికల్స్, ఆంథోసయనిన్ లాంటి వాటిని నిర్మూలిస్తాయి. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచి శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయటంలో కీలకపాత్ర పోషిస్తాయి. ముంజల పైన ఉండే పొట్టులోనూ ఎన్నో రకాల పోషకాలుంటాయి.

దిగొచ్చిన యోగి సర్కారు

- **కానిస్టేబుల్ పరీక్ష రద్దు**
- **ఇది విద్యార్థులు, యువత పెద్ద విజయం : రాహుల్**

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చింది. పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్ష ప్రశ్న పత్రం లీకేజీ కేసులో అభ్యర్థుల ధర్నాతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కానిస్టేబుల్ పరీక్షను రద్దు చేస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఈనెల 17, 18 తేదీలలో యూపీలో పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్ష జరిగింది. 60,244 పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 48 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 75 జిల్లాల్లోని 2370 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. అయితే, ప్రశ్నపత్రం లీకైందనీ వందలాది మంది అభ్యర్థులు శుక్రవారం రాష్ట్ర రాజధాని లక్నోలో నిరసన ప్రదర్శలనకు దిగారు. పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని యోగి సర్కారును డిమాండ్ చేశారు. ఎట్టకేలకు అభ్యర్థుల నిరసనలకు దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు నెలల్లో మళ్లీ పరీక్షను నిర్వహిస్తామని స్పష్టం చేసింది.

కాగా, పరీక్షా ప్రశ్నపత్రం లీకేజీ కేసు రాజకీయంగానూ తీవ్ర దుమారం రేపింది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, యూపీలో ప్రధాన ప్రతిపక్షం ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌లు స్పందించారు. పరీక్ష రద్దు అనేది విద్యార్థులు, యువత ఐక్యతకు పెద్ద విజయమని రాహుల్ ఎక్స్ వేదికగా అభివర్ణించారు. ఉద్యోగ ఖాళీలు ప్రకటనలు కేవలం చూపించుకోవటానికేననీ, ఫీజుల రూపంలో అభ్యర్థుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి, పేపర్‌లు లీకయ్యేలా చేసి, వాటిని రద్దు చేసే నాటకం బీజేపీ చేస్తుందని అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు.

3, 5 తరగతులకే ఈ ఏడాది ఎన్‌సిఇఆర్‌టి కొత్త పుస్తకాలు

న్యూఢిల్లీ : 2024-25 పాఠశాల విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) పాఠ్యపుస్తకాలు 3, 6 తరగతులకు మాత్రమే ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నుంచి ఈ సమాచారం అందింది. జాతీయ పాఠ్యాంశాల కార్యాచరణ (కరికులం ఫ్రేమ్‌వర్క్), జాతీయ విద్యా విధానం-2020 ఆధారంగా 1 మరియు 2వ తరగతికి సంబంధించిన పాఠ్యపుస్తకాలు ఇప్పటికే విడుదలయ్యాయి. ఇవి ఎన్‌సిఇఆర్‌టి వెబ్‌సైట్‌లో పిడిఎఫ్ రూపంలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. గత సంవత్సరం ప్రారంభించిన కొత్త కరికులం ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా 1 నుంచి 12వ తరగతి వరకు అన్ని తరగతులకు పాఠ్యపుస్తకాలను రాబోయే విద్యా సంవత్సరంలో ప్రవేశపెడతామని గతేడాది నవంబర్ 10న కేంద్ర విద్యాశాఖ తెలిపింది.

నిజనిర్ధారణ కమిటీ సభ్యులను అరెస్ట్ చేసిన బెంగాల్ పోలీసులు

కోల్‌కతా : సందేశ్‌ఖలీ వెళ్తున్న నిజనిర్ధారణ కమిటీ సభ్యులను ఆదివారం బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలోని భోజెర్‌హట్‌లో వారిని అదుపులోకి తీసుకున్నారు. కమిటీలోని ఆరుగురు సభ్యులను అరెస్ట్ చేశారని, అరెస్ట్ తర్వాత వారిని పిహెచ్‌క్యూ సభ్యులను లాల్‌బజార్ కోల్‌కతాకు తీసుకువచ్చారు. ఈ కమిటీలో ఈ బందంలో ఒపి వ్యాస్, పాట్నా హైకోర్టు మాజీ సిజె జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి రాజ్‌పాల్‌సింగ్, నేషనల్ ఉమెన్ కమిషన్ మాజీ సభ్యురాలు చారు వలి కన్నా, న్యాయవాది భావ్‌నా బజాజ్‌లు ఉన్నారు. పోలీసుల అరెస్టును ఖండిస్తూ నిజనిర్ధారణ కమిటీ సభ్యులంతా ధర్నా చేపట్టారు.

శాంతికి విఘాతం కలిగిస్తున్నారన్న కారణంతో ముందస్తు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

యెమెన్‌పై అమెరికా, బ్రిటన్ మళ్లీ దాడులు

- **18 ప్రాంతాలపై బాంబుల మోత**

సనా: ఇజ్రాయిల్ దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న యెమెన్‌పై అమెరికా, బ్రిటన్ మరోసారి బాంబు దాడులతో విరుచుకుపడ్డాయి. ఎర్ర సముద్రంలో తమ నౌకలపై యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటు జరిపిన దాడులకు ప్రతీకారం పేరుతో ఈ రెండు దేశాలు శనివారం అర్ధ రాత్రి నుంచే దాడులకు తెగబడ్డాయి. పద్దెనిమిది హౌతీల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడుల పరంపర సాగించినట్లు అమెరికా, బ్రిటన్ చెప్పుకున్నాయి. ఈ దాడుల్లో సనా నగరంలో పలు పౌర అవాస ప్రాంతాలు ధ్వంసమైనట్లు వార్తలొసాడ్తున్నాయి. మానవ ప్రాణాలను, స్వేచ్ఛా వాణిజ్యాన్ని రక్షించేందుకు తాము ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా వెనుకాడబోమని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఎప్పటిలానే రోటీన్ డైలాగులు చెప్పారు. ఉక్రెయిన్ నుంచి గాజా వరకు అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు అనుసరిస్తున్న విధానాలకు, అవి చెప్పేమాటలకు ఏమాత్రం పొంతన ఉండడం లేదు. దీంతో . మానవ హక్కులు, ప్రజాస్వామ్యం గురించి పశ్చిమ దేశాలు చెప్పే మాటలు విశ్వసనీయతను కోల్పోతున్నాయని అంతర్జాతీయ పరిశీలకులు పలువురు పేర్కొన్నారు.

డ్రైవర్ లేకుండా 78 కిమీ దూసుకెళ్లిన రైలు

శ్రీనగర్ : 'భారతీయ రైల్వే'లో భద్రత అగమ్యగోచరంగా మారింది. డ్రైవర్ లేకుండానే పదుల కిలోమీటర్లు దూసుకెళ్లిన రైలు ఉదంతం ఇందుకు తాజా ఉదాహరణగా నిలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే..ఆదివవారం లోకో పైలట్ లేకుండానే ఓ గూడ్స్ రైలు ఏకంగా 78 కిలోమీటర్లకుపైగా ప్రయాణించి కలకలం రేపింది. జమ్ముకశ్మీర్‌లోని కథువా స్టేషన్‌లో నిలిపిన ఓ సరకు రవాణా రైలు పంజాబ్ వైపునకు వెళ్లిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అధికారులు పలు స్టేషన్లలో రైలును అపేందుకు విఫలయత్నం చేశారు. చివరకు పంజాబ్‌లోని హెూషియాపూర్ జిల్లా ముకేరియన్‌లోని ఉచ్చి బస్సీ సమీపంలో రైలును నిలిపివేశారు. ఈ ఘటన రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి వెళ్లగా ఆయన విచారణకు ఆదేశించారు.

సౌత్ కరోలినా ప్రైమరీ ట్రంప్ కైవసం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న పోరులో మాజీ అధ్యక్షుడు, పచ్చి మితవాది డొనాల్డ్ ట్రంప్ సౌత్ కరోలినా ప్రైమరీని కైవసం చేసుకున్నాడు.ఈ పోరులో తన సమీప ప్రత్యర్థి నికీ హేలీకి మరోసారి చేదు అనుభవం ఎదురైంది. అమెరికా ఆగ్నేయ రాష్ట్రమైన ఈ మితవాద, మతవాద రాష్ట్రంలో ట్రంప్ 60శాతం ఓట్లు సాధించాడు. దీంతో ట్రంప్ ఖాతాలో ఇప్పటివరకు అయిదు ప్రైమరీస్ జమ అయింది. ఇంతకుముందు అయోవా, న్యూహాంప్‌షైర్, వర్జిన్ ఐలాండ్స్, నెవడా గెలుచుకున్నాడు. ట్రంప్ దూకుడు చూస్తుంటే వచ్చే నవంబరు5న జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌కు ప్రత్యర్థిగా రిపబ్లికన్ పార్టీ తరపున ట్రంప్ తలపడడం ఖాయమని అనిపిస్తోంది.

గెలుపు వాకిట!

విజయానికి 152 పరుగుల దూరంలో భారత్
ఛేదనలో మెరిసిన రోహిత్ శర్మ, యశస్వి
స్పిన్నర్లు అశ్విన్, కుల్దీప్ 9 వికెట్ల మాయాజాలం
రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 145 ఆలౌట్
భారత్, ఇంగ్లాండ్ నాల్గో టెస్టు మూడో రోజు

రాంచి : 152 పరుగులు... రాంచి టెస్టులో టీమ్ ఇండియా విజయానికి, ఇంగ్లాండ్‌పై టెస్టు సిరీస్ విజయానికి ఆతిథ్య భారత్ చేయాల్సిన పరుగులు. 192 పరుగుల సవాల్‌తో కూడిన ఛేదనలో భారత్ 40/0తో లక్ష్యం దిశగా సాగుతోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ (24 నాటౌట్, 27 బంతుల్లో 4 ఫోర్లు), యశస్వి జైస్వాల్ (16 నాటౌట్, 21 బంతుల్లో 1 ఫోర్) అజేయంగా ఆడుతున్నారు. భారత బ్యాటర్లు అంచనాలను అందుకుంటే.. రాంచి టెస్టులో టీ విరామం లోపే భారత్ గెలుపు సంబురాలు చేసుకోవచ్చు!. ఇక ధ్రువ్ జురెల్ (90, 149 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) అసమాన అర్ధ సెంచరీతో మెరువగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 307 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ (28, 131 బంతుల్లో 2 ఫోర్లు), ఆకాశ్ దీప్ (9, 29 బంతుల్లో 1 సిక్స్) జురెల్‌కు మంచి సహకారం అందించారు. జురెల్ స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్‌తో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 46 పరుగుల వెనుకంజతో సరిపెట్టుకుంది. స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్ (5/51), కుల్దీప్ యాదవ్ (4/22) మ్యాజిక్‌తో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో కుప్పకూలింది. ఓపెనర్ జాక్ క్రాళీ (60, 91 బంతుల్లో 7 ఫోర్లు) అర్ధ సెంచరీతో కదం తొక్కినా.. ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ స్పిన్ మాయలో పడింది. జానీ బెయిర్‌స్టో (30), బెన్ ఫోక్స్ (17), బెన్ డకెట్ (15) రెండెంకల స్కోరు చేయగలిగారు. 54.5 ఓవర్లలో 145 పరుగులకే ఇంగ్లాండ్ కథ ముగియగా.. ఆ జట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కలిపి భారత్ ముందు 192 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది.

మాయ చేశారు : తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగుల ఆధిక్యం. భారత స్పిన్నర్లపై ఎదురుదాడితో వేగంగా పరుగులు చేసిన రికార్డు. దీంతో సహజంగానే ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో మంచి స్కోరు సాధిస్తుందనే అంచనాలు కనిపించాయి. కానీ భారత మాయగాళ్లు ఇంగ్లాండ్ ఆశలను ఆవిరి చేశారు. ఓపెనర్లు జాక్ క్రాళీ (60), బెన్ డకెట్ (15) దూకుడుగా ఇన్నింగ్స్‌ను మొదలెట్టారు. ఇంగ్లాండ్ జోరుకు తొలి బ్రేక్ అశ్విన్ వేశాడు. ఇన్నింగ్స్‌తో ఐదో ఓవర్లో వరుస బంతుల్లో బెన్ డకెట్, ఒలీ పోప్ (0)లను సాగనంపాడు. డకెట్ షార్ట్ లెగ్‌లో సర్ఫరాజ్ చేతికి చిక్కగా.. ఒలీ పోప్ వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో 19/2తో ఇంగ్లాండ్ వరుస బంతుల్లో ఇద్దరు బ్యాటర్లను కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్ శతక హీరో జో రూట్ (11) జతగా జాక్ క్రాళీ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. కానీ రూట్ ఈసారి అశ్విన్ వల నుంచి తప్పించుకోలేకపోయాడు. 65/3తో ఇంగ్లాండ్ ఒత్తిడిలో పడినా.. జానీ బెయిర్‌స్టో (30, 42 బంతుల్లో 3 ఫోర్లు), జాక్ క్రాళీ దూకుడుగా ఆడారు. క్రాళీ 96 బంతుల్లో 3 ఫోర్లు, ఓ సిక్సర్‌తో అర్ధ సెంచరీ సాధించాడు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడికి కుల్దీప్ యాదవ్ విడదీశాడు. క్రాళీ కోసం కవర్స్‌ను వదిలేసిన కుల్దీప్ యాదవ్... అతడు ఏ షాట్ ఆడాలో తను నిర్దేశించాడు!. కుల్దీప్ మాయలో పడిన క్రాళీ కవర్స్‌లో షాట్ కోసం ప్రయత్నించి వికెట్‌ను కోల్పోయాడు. ఇక్కడ్నుంచి ఇంగ్లాండ్ పతనం వేగవంతమైంది. 110 పరుగుల వద్ద నాల్గో వికెట్ కోల్పోయిన ఇంగ్లాండ్.. మరో 35 పరుగులకే చివరి ఆరు వికెట్లను చేజార్చుకుంది. బెన్ స్టోక్స్ వికెట్లను సైతం గిరాటేసిన కుల్దీప్ యాదవ్..పర్యాటక జట్టును మరింత కష్టాల్లోకి నెట్టాడు. జానీ బెయిర్ స్టోను జడేజా పెవిలియన్‌కు చేర్చగా.. కుల్దీప్ యాదవ్ ఇన్నింగ్స్ 41వ ఓవర్లో రెండు వికెట్లు పడగొట్టాడు. టామ్ హర్ట్లీ (7), ఒలీ రాబిన్సన్ (0)లను అవుట్ చేసి ఇంగ్లాండ్‌ను ఆలౌట్ దిశగా తీసుకెళ్లాడు. వరుస వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని మొదలెట్టిన అశ్విన్.. ఒకే ఓవర్లో మరోసారి రెండు వికెట్లు కూల్చి లాంఛనం ముగించాడు. బెన్ ఫోక్స్ (17), జేమ్స్ అండర్సన్ (0) వికెట్లతో ఇంగ్లాండ్ కథ ముగిసింది. 53.5 ఓవర్లలో 145 పరుగులకే ఇంగ్లాండ్ చేతులెత్తేసింది. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో ఒకే ఓవర్లో ఏకంగా మూడు సార్లు రెండేసి వికెట్లు కోల్పోయి భారీ మూల్యం చెల్లించుకుంది.

సూపర్ జురెల్ : 177/7. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా దీన స్థితి. స్పెషలిస్ట్ బ్యాటర్లలో ధ్రువ్ జురెల్ మినహా అందరూ పెవిలియన్‌కు చేరారు. ఇక్కడ్నుంచి మరో 30 పరుగులు చేసినా గొప్పే అనిపించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం కోల్పోక తప్పదేమో అనిపించింది. కానీ యువ వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ (90) అదరగొట్టాడు. ఎం.ఎస్ ధోని, రిషబ్ పంత్ తరహాలో టెయిలెండర్లతో కలిసి అసమాన భాగస్వామ్యాలు నిర్మించాడు. కుల్దీప్ యాదవ్‌తో కలిసి 202 బంతుల్లో 76 పరుగులు జోడించిన జురెల్.. ఆకాశ్ దీప్ (9)తో కలిసి 75 బంతుల్లో 40 పరుగులు సాధించాడు. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 307 పరుగులు చేయగల్గింది. 96 బంతుల్లో మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో అర్ధ సెంచరీ సాధించిన జురెల్.. సెంచరీ ముంగిట వికెట్ కోల్పోయాడు. ఓవర్‌నైట్ స్కోరు 219/7తో మూడో రోజు ఉదయం బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ 30.3 ఓవర్లలో మరో 88 పరుగులు జోడించింది. ఇంగ్లాండ్ స్పిన్నర్లు షోయబ్ బషీర్ (5/119), టామ్ హర్ట్లీ (3/68) మాయ చేయగా.. పేసర్ జేమ్స్ అండర్సన్ (2/48) రాణించాడు.

ఛేదనలో దూకుడు : 192 పరుగుల ఛేదనలో భారత్ దూకుడుగా ఆడుతోంది. బజ్‌బాల్‌కు బజ్‌బాల్‌తోనే బదులు ఇచ్చేందుకు దంచికొడుతుంది. కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగు ఫోర్లు బాదగా.. యశస్వి జైస్వాల్ ఓ బౌండరీ కొట్టాడు. ఓపెనర్ల మెరుపులతో రెండో ఇన్నింగ్స్‌లో 8 ఓవర్లలోనే భారత్ 40 పరుగులు చేసింది. విజయానికి రోహిత్‌సేన మరో 152 పరుగుల దూరంలోనే నిలిచింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ క్రీజులో అజేయంగా నిలిచారు.

స్కోరు వివరాలు :

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ : 353/10

భారత్ తొలి ఇన్నింగ్స్ : 307/10

ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ : జాక్ క్రాళీ (బి) కుల్దీప్ యాదవ్ 60, బెన్ డకెట్ (సి) సర్ఫరాజ్ (బి) అశ్విన్ 15, ఒలీ పోప్ (ఎల్బీ) అశ్విన్ 0, జో రూట్ (ఎల్బీ) అశ్విన్ 11, జానీ బెయిర్‌స్టో (సి) పటీదార్ (బి) జడేజా 30, బెన్ స్టోక్స్ (బి) కుల్దీప్ యాదవ్ 4, బెన్ ఫోక్స్ (సి,బి) అశ్విన్ 17, టామ్ హర్ట్లీ (సి) సర్ఫరాజ్ (బి) కుల్దీప్ యాదవ్ 7, ఒలీ రాబిన్సన్ (ఎల్బీ) కుల్దీప్ యాదవ్ 0, షోయబ్ బషీర్ నాటౌట్ 1, జేమ్స్ అండర్సన్ (సి) జురెల్ (బి) అశ్విన్ 0, ఎక్స్‌ట్రాలు : 0, మొత్తం : (53.5 ఓవర్లలో ఆలౌట్) 145.

వికెట్ల పతనం : 1-19, 2-19, 3-65, 4-110, 5-120, 6-120, 7-133, 8-133, 9-145, 10-145.

బౌలింగ్ : రవిచంద్రన్ అశ్విన్ 15.5-0-51-5, రవీంద్ర జడేజా 20-5-56-1, మహ్మద్ సిరాజ్ 3-0-16-0, కుల్దీప్ యాదవ్ 15-2-22-4.

భారత్ రెండో ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ బ్యాటింగ్ 24, యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ 16, ఎక్స్‌ట్రాలు : 0, మొత్తం : (8 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 40.

బౌలింగ్ : జో రూట్ 4-0-17-0, టామ్ హర్ట్లీ 3-0-22-0, షోయబ్ బషీర్ 1-0-1-0.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68